విలేఖరులు కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 230 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శుక్రవారం 20 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 230 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 20 FRIDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# రాయచోటి మున్సిపల్ హౌసింగ్ అంతా తార్ మార్

- రెవెన్యూ మరియు హౌసింగ్ శాఖలు భారీ వసూళ్లు.
- రెవెన్యూ వారు చెప్పేది ఒక చోట.... హౌసింగ్ వాళ్లు కట్టించింది ఇంకొక చోట...
- సామాన్యుడిని అతలాకుతలం చేస్తున్న అవినీతి.
- ఏ జి గార్డెన్లో దాదాపు 150 ఇళ్లకు పైగా పట్టలే లేవు.అధికారుల అండతో నిర్మాణాలు.
- లక్షల్లో వసూళ్లు చేసి అసలు పట్టదారులకు కేటాయించిన స్థలం పరులపాలు.
- పునాదులు వేసుకొని బిల్లు పడిన లబ్ధిదారుల ఇళ్లకు తెలీకుండా అమ్మకానికి సిద్ధపడిన అధికారులు..?
- ఇంత జరిగిన చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న జిల్లా యంత్రాంగం.



రాయల్ జర్నలిజం ,రాయచోటి మున్సిపాలిటీ సెప్టెంబర్ 19:- మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక అనేక రంగాలలో దేశం ముందంజ వేసింది. దురదృష్టవశంగా మనదేశంలో ఆంధ్రప్రదేశ్ ,అన్నమయ్య జిల్లా, రాయచోటిలో అవినీతికూడ పెచ్చుపెరిగింది. అక్రమ సంపాదన ఉద్యోగుల లక్ష్యమయిపోయింది. ఏదోరకంగా తప్పుచేసి అయినా డబ్బు సంపాదించడం , తన పని పూర్తిచేసుకోవడం, ఆశ్రితులకు మేలు చేయడం, నీతికి సమాధి కట్టడం జరుగుతోంది. ముఖ్యంగా అన్నమయ్య జిల్లా హౌసింగ్ , రెవిన్యూ మరియు మున్సిపల్ కార్యాలయాలలో ఈ అవినీతి జాడ్యము విస్తరించిపోతోంది. ఈ కార్యాలయాలలో కిందిస్థాయి ఉద్యోగస్తుల నుంచి ప్రాజెక్టు డైరెక్టర్ వరకు అందరూ అవినీతి పరులని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇది జిల్లాకు పట్టిన దౌర్భాగ్యం. దీనిని అరికట్టడంలో జిల్లా పౌరులైన యువతీయువకులు ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు ముందడుగు వేయాలి.ముందుగా జిల్లాలో పై కార్యాలయాలలో జరిగే అవినీతి గూర్చి చూద్దాము. రాయచోటి మున్సిపాలిటీ మరియు రెవిన్యూలో ఇండ్లపట్టాలు పొందిన లబ్ధిదారులను పక్కనపెట్టి హౌసింగ్ వాళ్ల నకిలీ పట్టాదారులకు బిల్లులు కల్పించడం, రాయచోటి జిల్లా కేంద్రం కావడంతో నకిలీ వాళ్ళ నుంచి భారీగా వసూలు చేస్తూ రెవిన్యూ అధికారులు కూడా వారికి సహకరించడం, ప్రభుత్వము పంపిణీ చేసిన వస్తువులను దాచి, బ్లాక్ మార్కెట్లో అమ్మడం, ధరలు పెంచివేయడం, ప్రభుత్వానికి పన్నులు ఎగవేయడం వంటి పనులు చేస్తున్నారు. ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వము ప్రజలకు ఇచ్చే సదుపాయాలు ప్రజలకు లభించేలా చూడ్డానికి భారీగాలంచాలు మింగుతున్నారు. ముఖ్యంగా రాయచోటిలో రాయుడు కాలనీ, ఏజీ గార్డెన్, ఇందిరమ్మ కాలనీ మరియు సుబుకుతుల్లా కాలనీ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు మరియు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు భారీ వసూళ్లు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. నిజమైన ఇళ్ళ స్థలాలు లబ్ధిదారులు ఇల్లు కట్టుకొని ఇవ్వకుండా లంచాలు తీసికొంటూ అర్హులయిన వారికి అన్యాయం చేసి వారికి ఇష్టమైన (నకిలీ)వారికి ఇస్తున్నారు. నిజమైన లబ్ధిదారులపై ఎస్సీ ఎస్టీ కేసులు పెడతాం పనులు నిలుపుదల చేయండి లేదంటే మీ అంతు చూస్తామని బెదిరించడం నకిలీ పత్రాలు సృష్టించడం ఏసి గార్డెన్ లోఒక మహిళ భారీగా దందా చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.బ్యాంకుల హౌసింగ్ లోన్లు తీస్తామని లంచాలు తీసుకొంటున్నారు. నకిలీ పత్రాలతో బ్యాంకు వాళ్ళ దగ్గర లోన్లు తీస్తున్నారు.వీళ్లది కానటువంటి ఆస్తి వీళ్లకు కట్టబెట్టుతుండడంతో నకిలీ యజమానులు కూడా అత్యవసర పరిస్థితుల్లో ముట్టచెప్పవలసివస్తోంది. ఇప్పటికే రాయచోటి హౌసింగ్




లో పలువురి వర్క్ ఇన్స్పెక్టర్ను విధుల నుంచి తొలగించినట్లు సమాచారం.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి బాధితులకు న్యాయం చేయాలని వాపోతున్నారు.ఇట్లా జిల్లాలో అవినీతి అన్ని రంగాలలో తాండవిస్తోంది. ఈ అవినీతిని అరికట్టడానికి యువతీయువకులు ముందుకు రావాలి. పత్రికలకు అవినీతి శాఖ వారికి తెలియజేయాలి. అవినీతి నిరోధక శాఖ ఉద్యోగులు కూడా మరింత చురుకుగా పనిచేసి లంచగొండులను నిర్బంధించాలి. రోజుకొక లంచగొండిని, కల్తీ వ్యాపారిని, దుష్ట రాజకీయవేత్తను ప్రభుత్వానికి యువత అప్పగిస్తే, కొద్దిరోజులలో జిల్లాలో దానంతట అదే అంతరిస్తుంది. అవినీతిపరులకు ప్రభుత్వం కూడ గట్టి శిక్షలు విధించాలి. వారి ఉద్యోగాలు తీసివేయాలి.క్రమశిక్షణ చర్యలు కోసమని బదిలీ చేయడం వంటి మానుకొని, జైలు శిక్షలు వేయాలి. అవినీతి నిర్మూలన ప్రజలందరి లక్ష్యం కావాలి. లేనిచో ఈ అవినీతి చెదపురుగు జిల్లాలోని రాయచోటి పట్టణాన్ని కొరికి తినేస్తాయి.

## హమ్మయ్య.. రెండో బోటును ఒడ్డుకు చేర్చిన ఇంజినీర్లు



విజయవాడ: ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న రెండో బోటును బెకెం ఇంజినీర్లు సరికొత్త ప్రణాళికతో బయటకు తీశారు. ఇనుప గడ్డర్లతో రెండు పడవలను అనుసంధానించి అడ్డుపడిన పడవను వెలికి తీశారు.నీటమునిగిన పడవను చైన్ పుల్లర్‌తో ఎత్తుకు లేపి బ్యారేజీ ఎగువన పున్నమి ఘాట్ వద్దకు చేర్చారు. బ్యారేజీ వద్ద ఇంకా మరో భారీ బోటు, మోస్తరు బోటు నదిలో ఉన్నాయి. శుక్రవారం మూడో బోటును ఒడ్డుకు తరలించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

## నాణ్యత లేని ఇళ్ల స్థానంలో కొత్త నిర్మాణాలు : మంత్రి



అమరావతి : ఏపీ వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న హౌసింగ్ కాలనీలోని ఇళ్లను మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.గుంటూరు జిల్లా పేరేచర్ల హౌసింగ్ కాలనీలో ఉన్న లేఅవుట్లను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. లబ్ధిదారులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేరేచర్ల హౌసింగ్ కాలనీలో మొత్తం 18వేలకు గాను 11వేల ఇళ్ల నిర్మాణాలను చేపట్టినట్లు వివరించారు. ఇళ్ల నిర్మాణంలో చోటుచేసుకున్న అవకతవకలపై సీఎం చంద్రబాబు విజిలెన్స్ విచారణ వేశారన్నారు. ఆ నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం తరఫున గుత్తేదారులకు పూర్తి సహకారం అందిస్తామని, వీలైనంత త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. 2025 మార్చి దాటితే లబ్ధిదారులకు బ్యాంకు రుణం వచ్చే పరిస్థితి ఉండదన్నారు. హౌసింగ్ కాలనీల్లో విద్యుత్తు, రహదారులు, తాగునీరు ఇలాంటి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. నాణ్యత లేకుండా నిర్మించిన ఇళ్ల స్థానంలో కొత్త ఇళ్లు నిర్మించి ఇస్తామని లబ్ధిదారులకు భరోసా ఇచ్చారు.

## 37 వేల తీర్పులను హిందీలోకి అనువదించాం: సీజేఐ



దిల్లీ: స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి సుప్రీం కోర్టు వెలువరించిన వాటిలో దాదాపు 37 వేల తీర్పులను ఇప్పటి వరకు హిందీలోకి అనువదించినట్లు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ తాజాగా వెల్లడించారు.వివిధ భారతీయ భాషల్లోకి తీర్పులను అనువదించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.సుప్రీం ఇప్పటివరకు ఇచ్చిన తీర్పుల్లో ఎక్కువగా హిందీలోకి అనువదించగా.. ఆ తర్వాతి స్థానంలో తమిళం ఉన్నట్లు వెల్లడించారు. ఓ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. రాజ్యాంగం గుర్తించిన ప్రాంతీయ భాషల్లోకి తీర్పులను అనువదిస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది.రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో పొందుపర్చిన 22 భాషల్లోకి అనువదిస్తున్నట్టు తెలిపారు. అతి త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. విచారణ సమయంలో ఈ-ఎస్‌సీఆర్ ఉపయోగించి పాత తీర్పులను ప్రస్తావించాలని న్యాయవాదులకు జస్టిస్ డీవై చంద్రచూడ్ సూచించారు. ఈ-ఎస్‌సీఆర్ ద్వారా సుప్రీంకోర్టు తీర్పులను ఉచితంగా పొందేందుకు సామాన్య ప్రజలు, న్యాయ విద్యార్థులకూ వీలు కల్పించింది. ఈ ప్రాజెక్టును 2023లో ప్రారంభించింది.విచారణ సమయంలో న్యాయవాదులు ఈ-ఎస్‌సీఆర్‌ను ఉపయోగించి తమ వాదనల్లో గతంలో ఇచ్చిన తీర్పులు ఉదహరించుకోవచ్చు. ఈ తీర్పులు సుప్రీంకోర్టు వెబ్‌సైట్, మొబైల్ యాప్, నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్‌జేడీజీ)కి సంబంధించిన పోర్టల్‌లోనూ అందుబాటులో ఉంటాయి. అయితే.. సుప్రీం తీర్పుల అనువాదం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కోర్టుల్లో అందుబాటులోకి వస్తుందని ధర్మాసనం పేర్కొంది.

## రహదారి పనులు 100 రోజుల్లో పూర్తి చేస్తాం : మంత్రి బీసీ జనార్దన్



అమరావతి : ఏపీలో ఎన్‌హెచ్ఏ కింద రూ. 6585 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రహదారి పనులకు ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రంలో మొత్తం 348 కిలోమీటర్ల మేర హైవేల నిర్మాణం జరుగుతోందని, 31 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారిగా స్థాయి పెంచాలని కేంద్రాన్ని కోరామన్నారు. గడచిన ఐదేళ్లుగా రహదారుల్లో గుంతలు పూడ్చకుండా వదిలివేశారని విమర్శించారు.వైకాపా హయాంలో ఆ కారణంగానే రాష్ట్రానికి పెట్టుబడులు కూడా రాలేదని చెప్పారు. ప్రస్తుతం ఆ భారం తమ ప్రభుత్వంపైనే పడిందన్నారు. రూ. 290 కోట్లతో రోడ్ల మరమ్మతులు చేసేందుకు సీఎం ఆదేశాలు జారీ చేశారని, వర్షాలు తగ్గిన వెంటనే పనులు మొదలు పెట్టాలని నిర్ణయించామన్నారు. నవంబర్ నుంచి పనులు మొదలు పెట్టి వందరోజుల్లో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కొన్ని రాష్ట్ర రహదారులను కూడా పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించామని, మొత్తం 2 వేల కిలోమీటర్ల మేర ఇలా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందని వివరించారు. పీపీపీ విధానంలో టోల్ వసూలు చేసి రహదారుల నిర్వహణ చేపడతామన్నారు. అమరావతి, అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే అదే రూట్ మ్యాప్ ఉంటుందని తెలిపారు.

## పవన్ ఆదేశాల మేరకు నడుచుకుంటా: మాజీ మంత్రి బాలినేని



మంగళగిరి: అడిగిన వెంటనే పార్టీలోకి ఆహ్వానించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో పవన్‌తో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. త్వరలో ఒంగోలులో కార్యక్రమం ఏర్పాటు చేసి పవన్ సమక్షంలో జనసేనలో చేరనున్నట్టు బాలినేని తెలిపారు."పవన్ ఆదేశాల మేరకు పనిచేస్తా. అందరినీ కలుపుకొని జనసేన అభివృద్ధికి కృషిచేస్తా. జగన్‌ను బ్లాక్‌మెయిల్ చేసినట్టు కొన్ని యూట్యూబ్ ఛానళ్లు రాశాయి. గతంలో నన్ను ఎన్ని ఇబ్బందులు పెట్టినా వైకాపాను వీడలేదు. జగన్‌ను నమ్మి ఆస్తులు పోగొట్టుకున్నా. సమావేశాల్లో జగన్ ఎప్పుడూ నా గురించి మాట్లాడలేదు. నాతో పరిచయం లేకపోయినా పవన్ నా గురించి మంచిగా మాట్లాడారు. నాకు పదవులు ముఖ్యం కాదు.. గౌరవం కావాలి. స్వచ్ఛందంగా జనసేనలో చేరుతున్నా.. పదవులు ఆశించలేదు" అని బాలినేని తెలిపారు.

## చంద్రబాబు సర్కార్‌కు బిగ్ ట్విస్ట్ ఇచ్చిన కాదంబరీ జెత్వానీ..!

అమరావతి: ఏపీలో సంచలనం రేపుతున్న ముంబై నటి కాదంబరీ జెత్వానీ కేసును ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ అధికారులతో పాటు మరో ఇద్దరు కింది స్థాయి పోలీసు అధికారుల్ని కూడా సస్పెండ్ చేసింది.ఇంతవరకూ బాగానే ఉన్నా కాదంబరీ జెత్వానీపై గతంలో వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ పెట్టిన కేసు మాత్రం వెనక్కి తీసుకోలేదు. దీంతో ఆ కేసే ఇప్పుడు కీలకంగా మారిపోయింది.ఇవాళ సచివాలయానికి తన లాయర్లతో కలిసి వచ్చిన కాదంబరీ జెత్వానీ హోంమంత్రి వంగలపూడి అనితను కలిశారు. అప్పట్లో వైసీపీ పెద్దల ఆదేశాలతో ఐపీఎస్‌లు తనను ఎలా వేధించారో వివరించారు. తనకు ఇప్పటికైనా న్యాయం చేయాలని కోరారు. అలాగే అప్పట్లో వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పీఎస్ లో తనపై పెట్టిన కేసు వెనక్కి తీసుకోవాలని కోరారు. అయితే దీనిపై హోంమంత్రి అనిత ఆమెకు నేరుగా హామీ ఇవ్వలేదని తెలుస్తోంది. ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని చెప్పి పంపినట్లు తెలుస్తోంది.అక్కడే పెద్ద ట్విస్ట్ ఉంది. హోంమంత్రితో భేటీ తర్వాత బయటికి వచ్చిన కాదంబరి లాయర్ నర్రా వెంకటేశ్వరరావు అసలు విషయం బయటపెట్టారు. ఏపీలో కాదంబరిపై పెట్టిన



కేసు వెనక్కి తీసుకుంటే ఇందుకు కారణమైన ముంబైలో పారిశ్రామికవేత్తపై తాము ఫిర్యాదు చేస్తామని తెలిపారు. దీంతో ఈ మొత్తం వ్యవహారంలో ఇదే టర్నింగ్ అవుతుందని భావిస్తున్నారు. ఎందుకంటే వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు సన్నిహితుడైన ఆ పారిశ్రామిక వేత్తను వదిలేసి ఏపీలో కూటమి ప్రభుత్వం అప్పట్లో ఆమెను క్షేత్రస్థాయిలో వేధించిన ఐపీఎస్ లను మాత్రమే సస్పెండ్ చేసింది. ఇప్పుడు కాదంబరి కోరినట్లుగా ఆమెపై కేసును ప్రభుత్వం వెనక్కి తీసుకుంటే ఆమెకు క్లీన్ చిట్ ఇచ్చినట్లవుతుంది. ఇప్పటికే ఆమె హనీట్రాప్ కు పాల్పడిందని వైసీపీ ఆరోపణలు చేస్తోంది. అదే సమయంలో ఆమెకు క్లీన్ చిట్ ఇస్తే ముంబైలో సదరు పారిశ్రామికవేత్తపై ఆమె అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతోంది. దీంతో ఆమెకు క్లీన్ చిట్ ఇస్తారా లేదా అన్నది ఇప్పుడు కీలకంగా మారింది.

## ఉండేదెవరు ? పోయేదెవరు ?

### జిల్లాల వారీగా నేతలతో జగన్ వరుస భేటీలు..

అమరావతి: ఏపీలో అధికారం కోల్పోయాక వైసీపీకి కష్టకాలం నడుస్తోంది. ముఖ్యంగా అసెంబ్లీలో కేవలం 11 ఎమ్మెల్యేలకే పరిమితం కావడం, మండలిలో బలం ఉన్నా ఏమీ చేయలేని పరిస్థితులు ఉండటంతో నేతలు ఒక్కొక్కరుగా జారుకుంటున్నారు.ఇందులో అధినేత జగన్ కు అత్యంత సన్నిహితులైన బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభాను వంటి వారు ఉండటంతో ఏం చేయాలో తెలియక ఇతరులు సతమతం అవుతున్నారు. ఈ నేపథ్యంలో జగన్ పార్టీకి చెందిన జిల్లాల నేతల్ని పిలిపించుంటున్నారు.నిన్న నెల్లూరు జిల్లా నేతలతో భేటీ అయిన జగన్, ఇవాళ ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన నేతలతో భేటీ అయ్యారు. ఇందులో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల వైసీపీ నేతలు ఉన్నారు. వీరితో జిల్లాల వారీగా ఆయన భేటీలు అవుతున్నారు. ఆయా జిల్లాల్లో తాజా పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. పార్టీ ఫిరాయించే అవకాశం ఉన్న నేతల్ని గుర్తించాలని, వారి విషయంలో చర్చలు జరపాలని కూడా కోరుతున్నట్లు



తెలుస్తోంది.ఉత్తరాంధ్ర జిల్లాల్లో పార్టీ క్లీన్ స్వీప్ అయిపోయిన పరిస్థితుల్లో ప్రజాప్రతినిధుల కొరత తీవ్రంగా ఉంది. గత ఎన్నికల్లో ఓడిపోయిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను సైతం తాజాగా ఎమ్మెల్సీ చేసి మండలిలో విపక్ష నేతగా నియమించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో మరికొందరు నేతలు కూడా పక్కచూపులు చూస్తున్నారన్న సమాచారంతో జగన్ అప్రమత్తమయ్యారు. ఆయా జిల్లాల్లో తాజా పరిస్థితుల్ని సమీక్షించి నేతలకు అవసరమైన సూచనలు చేస్తున్నారు. మరికొన్ని రోజులు ఈ భేటీలు కొనసాగే అవకాశం ఉందని చెప్తున్నారు. మరోవైపు జిల్లా అధ్యక్షుల మార్పుల్ని కూడా జగన్ వరుసగా చేపడుతున్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## సరైన దిశలో తొలి అడుగు

కోర్టు నోరు విప్పిందంటే న్యాయం నిలబడుతుందని సామాన్యులకు ఆశ. దేశంలో చట్టాలను తుంగలో తొక్కుతున్న బుల్‌డోజర్ సంస్కృతిపై మంగళవారం దేశ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు కాసింతైనా సంతోషం కలిగిస్తున్నది అందుకే. అనేక రాష్ట్రాలలో క్రిమినల్ కేసుల్లో దర్యాప్తును ఎదుర్కొంటున్న నిందితులు, వారి కుటుంబ సభ్యుల ప్రైవేట్ గృహాలు, ఆస్తు లపై బుల్‌డోజర్లను నడిపిస్తూ... 'దాన్ని ఘనకార్యంగా పేర్కొంటూ, సమర్థించుకుంటున్న' వైఖరి పాలకుల సాక్షిగా పెచ్చుమీరుతోంది. ఈ పరిస్థితుల్లో తదుపరి విచారణ జరిగే అక్టోబర్ 1 దాకా దేశవ్యాప్తంగా ఈ అడ్డగోలు కూల్చివేతలన్నిటికీ సుప్రీమ్ కోర్ట్ అడ్డుకట్ట వేయడం విశేషం. అదే సమ యంలో నీటి వసతులు, రైల్వే లైన్లకు అడ్డుగానూ, ఫుట్‌పాత్‌లు, ప్రభుత్వ స్థలాల్లోనూ సాగిన దురా క్రమణలనూ, అనధికారిక నిర్మాణాలనూ కూల్చేందుకు అభ్యంతరం లేదని సుప్రీమ్ పేర్కొంది. అలాగే, కూల్చివేతలపై దేశవ్యాప్తంగా అమలయ్యేలా నిర్ణీత మార్గదర్శకాల్ని రూపొందించాలన్న కోర్ట్ ప్రతిపాదన హర్షణీయం. ఇన్నాళ్ళ తరువాత ఇప్పటికైనా ఇది సరైన దిశలో సరైన అడుగు. యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలోని ఉత్తరప్రదేశ్‌లో 2017లో ఈ బుల్‌డోజర్ న్యాయానికి బీజం పడింది. ఆ తరువాత ఇది అనేక బీజేపీ పాలిత రాష్ట్రాలకు పాకింది. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే ఇప్పటికి 4.5 లక్షల దాకా గృహాలు ఇలా నేలమట్టమయ్యాయని అంచనా. ఇకపై చట్టవిరుద్ధంగా ఒక్క కూల్చివేత జరిగినా అది పూర్తిగా రాజ్యాంగ విధానానికే విరుద్ధమని కోర్ట్ పేర్కొనడం గమనార్హం. నిజానికి, గతంలోనూ కోర్టులు ఇలాంటి వ్యాఖ్యలు చేసినా, వాటి ఆదేశాలను ధిక్కరిస్తూ అనేకచోట్ల కూల్చివేతలు యథేచ్ఛగా సాగాయి. అసలు అనేక రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని నిందితుల మీదకు బుల్‌డోజర్‌ను నడిపిస్తున్న తీరుపై చాలా కాలంగా చర్చ జరుగుతోంది. తప్పు చేసినవారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సింది పోయి, నోటీసులైనా ఇవ్వకుండా, నిర్ణీత ప్రక్రియ ఏదీ పాటించకుండా వారికి శిక్షగా బుల్‌డోజర్‌ను ఉపయోగించడమేమిటనే ధర్మబద్ధమైన ప్రశ్నలు వినిపిస్తూ వచ్చాయి. పైపెచ్చు, ముస్లిమ్‌ల ఇళ్ళను లక్ష్యంగా చేసుకొని కూల్చివేతలు సాగించడమనేది బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పాలనా విధానంగా తయారవడం ఆందోళన రేపింది. ఈ పరిస్థితుల్లో జస్టిస్ బి.ఆర్. గవాయ్, కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీమ్ కోర్ట్ డివిజన్ బెంచ్ ఈ పద్ధతిని తప్పుబట్టింది. ఒక కేసులో నిందితులైనంత మాత్రానో, లేదంటే దోషి అయినంత మాత్రానో వారి ఇంటిని కూల్చేయవచ్చా? అందుకు చట్టం అనుమతిస్తుందా? లేదు కదా! ఆ మాటే సుప్రీమ్ అంటోంది. పైగా ఇంట్లో ఎవరో ఒకరు నేరం చేస్తే, కూల్చివేతలతో ఆ కుటుంబం మొత్తానికీ శిక్ష విధించడం ఏ రకంగా సబబు? ప్రభుత్వ పాలన నిర్వహించే కార్యనిర్వాహక వ్యవస్థే జడ్జిగా మారి, శిక్షించవచ్చా? ఆక్రమణలనూ, అనధికారిక నిర్మాణాలనూ తొలగించేందుకు వివిధ రాష్ట్రాల్లోని స్థానిక చట్టాలు అనుమతిస్తున్నాయి. కానీ, వాటిని ప్రతిపక్షాల పీక నొక్కేందుకూ, నిర్ణీత వర్గాలపై ప్రతీకారేచ్ఛకూ సాధనంగా మార్చుకోవడంతోనే అసలు సమస్య. గొంతు విప్పిన భారతీయ ముస్లిమ్‌లపై ఉద్దేశపూర్వకంగా సాగుతున్న దాడిలో భాగమే ఈ కూల్చివేతలని చివరకు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సైతం పేర్కొనే పరిస్థితి వచ్చిందంటే తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఈ బుల్‌డోజర్ న్యాయం దేశంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ పద్ధతుల్లో సాగుతున్నా, అన్ని చోట్లా ఒక అంశం మాత్రం సర్వసాధారణం. అది ఏమిటంటే – గతంలో కోర్టులిచ్చిన ఆదేశాలను పట్టించుకోకుండా, నిర్ణీత ప్రక్రియ అంటూ లేకుండానే ఈ కూల్చివేతలు కొనసాగడం! దురాక్రమణ లకు వ్యతిరేకంగా ఉద్యమం అంటూ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ లాంటి చోట్ల ఇటీవలి కూల్చివేతల్లోనూ చట్ట ఉల్లంఘన నిర్భీతిగా సాగింది. గుజరాత్, అస్సామ్, త్రిపురల్లో సైతం కూల్చివేతల పర్వానికి కట్టడి లేకుండా పోయింది. అసాంఘిక శక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమిస్తోందనే భావన కల్పిస్తూ, రాజకీయ లబ్ధి పొందడం అధికార పార్టీల వ్యూహం. దానిలోని మతపరమైన కోణాన్ని కప్పిపుచ్చడం వాటికి వెన్నతో పెట్టిన విద్య. ఈ బుల్‌డోజర్‌సంస్కృతిపై భారత అత్యున్నత న్యాయస్థానం జోక్యానికి ఇంతకాలం పట్టడం విచారకరమే. అయితే, ఇప్పుడిక పనిప్రదేశాల్లో లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా 'విశాఖ' మార్గదర్శకాలు చేసినట్టుగానే దీనిపైనా అఖిల భారత స్థాయిలో కోర్టు మార్గదర్శకాలు ఇవ్వనుండడం ఒకింత ఊరట. అనధికారిక నిర్మాణాల గుర్తింపు, నోటీసులివ్వడం, వాదనలు వినడం, అనంతరం చట్టబద్ధంగా కూల్చివేతలు జరపడం... ఈ ప్రక్రియ అంతటికీ దేశవ్యాప్తంగా ఒకే విధమైన నియమావళి ఉండడం కచ్చితంగా మంచిదే. ఇటీవలి కూల్చివేతల డేటాను నిశితంగా సమీక్షిస్తే అనేక లోపాలు కనిపిస్తాయి. అందుకే, ఈ అంశంపై సంబంధిత వర్గాల నుంచి సూచనలు కోరుతున్న కోర్ట్ రేపు మార్గదర్శకాల రూపకల్పనలోనూ జాగ్రత్తగా వ్యవహరించడం కీలకం. మత ఘర్షణలు, ఆ వెంటనే సాగే కూల్చి వేతల మధ్య సంబంధాన్ని కప్పిపుచ్చేందుకు పాలకులు ఎత్తులు వేయడం తరచూ చూస్తున్నాం. ఆ పన్నాగాలు పారనివ్వకుండా మార్గదర్శకాల తయారీ అవసరం. అలాగే, ఎప్పుడో నోటీసులు ఇచ్చా మని మభ్యపెట్టేందుకు వెనకటి తేదీలతో కాగితాలు చూపించి, పాలనా యంత్రాంగం ఇష్టారీతిన సాగించే కూల్చివేతలకు చెక్ పెట్టాలి. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా జరిగే ఏ చర్యలనూ అనుమతించని రీతిలో నియమావళిని కట్టుదిట్టంగా రూపొందించాలి. ఆదేశాల ఉల్లంఘనను తీవ్రంగా పరిగణించి, కోర్టు ధిక్కారం కింద కఠిన చర్యలు చేపట్టాలి. ప్రజలెనుకున్న పాలకులు తామే జడ్జీలుగా, తామే శిక్షలు అమలు చేసేవారిగా ప్రవర్తిస్తే అది పౌరుల ప్రాథమికహక్కులకే భంగకరం.

# మృతి చెందిన రైతు పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించిన కుప్పాల



సిద్దవటం రాయల్ జర్నలిజం సెప్టెంబర్19: సిద్ధవటం మండలం బొగ్గుడి వారి పల్లి గ్రామపంచాయతీ పాలకొండ్రాయిని పల్లెలో రైతు కుప్పాల వెంకటసుబ్బయ్య (65) (అలియాస్) మీసాల వెంకటసుబ్బయ్య తన సొంత పొలంలో పంటకు నీళ్లు కట్టుతుండగా ఒక్కసారిగా ఛాతి నొప్పి రావడంతో పొలంలో చనిపోయినట్లు కుటుంబీకులు తెలియజేశారు మృతి చెందిన రైతు కుటుంబానికి గురువారం తెలుగుదేశం పార్టీ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజర్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య మృతి చెందిన రైతు పార్టివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా సమీప బంధువు రైతు కుప్పాల వెంకటసుబ్బయ్య చనిపోవడం మా కుటుంబానికి తీరనిలోటని రాష్ట్ర ప్రభుత్వం తరఫున చనిపోయిన రైతు కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తానని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని తెలియజేశారు

# విద్యార్థి ఆత్మహత్య ప్రయత్నానికి కారణమైన నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి



కడప రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 19: కడప నగరంలోని హరి టవర్స్ దగ్గర ఉన్న నారాయణ జూనియర్ కళాశాలలో చదువుతున్న చైతన్య అనే విద్యార్థి ఆత్మహత్య ప్రయత్నానికి చేయగా విద్యార్థిని కడప రిమ్స్ కి తరలించారు. వెంటనే సమాచారం తెలుసుకున్న ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి వారి బృందం విద్యార్థిని రిమ్స్ లో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించడం జరిగింది. అలాగే సమాచారం అడగగా నారాయణ విద్యాసంస్థలు విద్యార్థులని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అలాగే వైస్ ప్రిన్సిపల్ మరియు సిబ్బంది అందరూ కూడా తిడుతూ కొట్టారని ఆ అవమానాన్ని భరించలేక వాజ్మాయిల్ తాగడం జరిగిందని తెలపడం జరిగింది. విద్యార్థి ఆరోగ్యం విషమంగా ఉందని వారు అన్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థలు ఫీజులు దోపిడీతో విద్యార్థుల జీవితాలతో, ప్రాణాలతో చలగాటమాడుతున్నారు. సంఘటన జరిగి కొన్ని గంటలవుతున్న కనీసం విద్యార్థి ఆరోగ్యం గురించి జిల్లా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం చొరవ చూపలేదు. గతంలో కూడా అదే విద్యా సంస్థల్లో అనేకమంది విద్యార్థులకు యాజమాన్యం కొట్ట గా చేతులు విరగడం వంటివి అనేక ప్రమాదా లు జరిగాయి దీనిపైన విద్యాశాఖ అధికా రులు పట్టించుకోనందువలన అధికారుల పరివేక్షణ లోపంలోనే విద్యార్థులకు అనేక సంఘటనలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా కూడా విద్యార్థి కి మెరుగైన వైద్యం అందించాలని అదే విదంగా ఆత్మహత్య ప్రయత్నానికి కారణమైన నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థుల పక్షాన ఆందోళన చేపడతామని వారు అన్నారు ఈ కార్యక్రమం లో వినయ్, పండు తదితరులు పాల్గొన్నారు..

# అసైన్మెంట్ భూముల రికార్డులు పరిశీలించిన సబ్ కలెక్టర్



రాయల్ జర్నలిజం (కాకుమాను) తెనాలి సబ్ డివిజన్ పరిధిలోని కాకుమాను మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్ సంజనా సింహ గురువారం అసైన్మెంట్ భూముల కొరకు ప్రతిపాదన పంపబడిన 21 రెవెన్యూ రికార్డులు పున పరిశీలన కొరకు విచ్చేసి కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు, అనంతరం మండల పరిధిలోని కొమ్మూరు గ్రామంలో అసైన్మెంట్ చేయబడిన పట్టాదారుల భూములను పరిశీలించి సంబంధిత వ్యక్తులతో కలిసి మాట్లాడారు. కార్యాలయ సిబ్బంది, మండల తహసిల్దార్ బి వెంకటస్వామి, సబ్ రిజిస్టర్ వి నీరజ, మండల సర్వేయర్ బి శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# ప్రత్యామ్నాయ పంట ఉలవలు పంపిణీ



అమరాపురం రాయల్ జర్నలిజం: స్థానిక మండల కేంద్రంలోని మండల వ్యవసాయ కార్యాలయం నందు ఖరీఫ్ 2024 సీజన్లో దుక్కి దున్నుకొని అలాగే బీడుగా వదిలేసిన భూములకు ప్రత్యామ్నాయ పంటగా ఉలువలు 80% రాయితీతో ప్రభుత్వం రైతులకు అందజేస్తుందన్నట్లు మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలిపారు. సత్యం మాయ పంటలో భాగంగా ఉలవల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కన్వీనర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ఉలువలు పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని,అలాగే మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకున్న రైతులందరికీ కూడా ఉలువలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రసాదు మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి మైనారిటీ నాయకుడు దాదు మాజీ ఎంపీపీ రామిరెడ్డి కార్యక్రమంలో అమరాపురం గ్రామ రైతులు, మహిళా రైతులు స్థానిక నాయకులు రైతు సేవ కేంద్రం అధికారి కావ్య పాల్గొన్నారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ తప్పనిసరి




రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 19: ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఏపీ మోడల్ స్కూల్ లతోపాటు అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని దీనితో విద్యార్థులలో క్రమశిక్షణ, ఐక్యత భావం పెంపొందుతుందని అన్నమయ్య జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి కోరారు. గురువారం ఉదయం రాయచోటి లోని జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ నందు స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్స్ కు ప్రారంభ కోర్స్ నందు శిక్షణా కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం యూనిట్ ఏర్పాటు కోసం రిజిస్ట్రేషన్ చేసిన వారు ఈ సంవత్సరం కూడా రెన్యువల్ రిజిస్ట్రేషన్ ను తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. బాలురు (స్కౌట్స్), బాలికలు( గైడ్స్) తో కూడిన స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్స్ లలో బాలురకు ఒక యూనిట్, బాలికలకు మరొక యూనిట్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే అదనపు యూనిట్లను కూడా ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ప్రస్తుత బిగినర్స్ కోర్స్ శిక్షణ అనంతరం స్కౌట్ మాస్టర్లకు, గైడ్ కెప్టెన్లకు బేసిక్ శిక్షణను ఇచ్చి వారికి సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ నందు చేరిన విద్యార్థులకు రెండు సంవత్సరాలు శిక్షణా కార్యక్రమం, క్యాంపులలో భోజన వసతి ఉచితంగా అందించబడుతుందన్నారు. ఈ రెండు సంవత్సరాల శిక్షణలో త్రితీయసోపానం, రాజ్య పురస్కార్ కోర్స్ ఎగ్జామ్స్ నిర్వహించి ప్రతిభ చూపిన వారికి గవర్నర్ గారిచే జారీ చేయబడిన సర్టిఫికెట్స్ ప్రధానం చేయబడుతుందన్నారు.

ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ కలవారికి జీవో నెంబర్ 27 ప్రకారం విద్యా, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. రాయచోటి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రేఖ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థులలో శారీరక దారుఢ్యంతోపాటు మానసిక వికాసం అలబడుతుందన్నారు. స్కౌట్ విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించుకుని రోల్ మోడల్ గా ఎదగాలన్నారు. అనంతరం సుండుపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జయన్న మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ టెక్నాలజీ కాలంలో విద్యార్థులు చెడు దారి పట్టకుండా ఉండడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ దోహదపడుతుందన్నారు. దీని ద్వారా విద్యార్థులకు చిన్ననాటి నుండే సామాజిక సేవా భావం, నైతిక విలువలు పెంపొందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, రాయచోటి, రామాపురం, లక్కిరెడ్డిపల్లి, వీరబల్లి,సుండుపల్లి, కలకడ, కెవిపల్లి మండలాల పాఠశాలల నుండి వచ్చిన స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.

# దళితుల భూమిని ఆక్రమించిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 19: దళితుడు బుడ్డ పల్లి కదిరప్ప కు చెందిన భూమిని, దౌర్జన్యంగా ఆక్రమించి, సాగు చేస్తున్న రహంతుల్లా అతని కుటుంబ సభ్యులపై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, దళితుల భూమిని దళితులకే కేటాయించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) అన్నమయ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో, అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలను ప్రారంభించడం జరిగింది. ఈ దీక్షలను దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1961లో, గుర్రంకొండ మండలం, గుర్రంకొండ టౌన్, పాత ఇందిరమ్మ కాలనీకి చెందిన బుడ్డపల్లి కదిరప్ప అనే ఎస్సీ మాదిగ కులానికి చెందిన దళితునికి, వారి గ్రామ పొలంలోని సర్వేనెంబర్ 522/3 లో ఒక ఎకరా నాలుగు సెంట్లు వ్యవసాయ భూమిని ప్రభుత్వం కేటాయించడం జరిగిందని తెలిపారు. అయితే గుర్రంకొండ కు చెందిన రహంతుల్లా అనే వ్యక్తి, దళితుల భూమిని కబ్జా చేసి, వారిని భూమి వద్దకు రానీయకుండా బెదిరింపులకు పాల్పడుతూ, అనేక ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలోనే బాధిత దళితులు, అనేక పర్యాయాలు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ న్యాయం జరగలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో, గత అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్ గారికి ఫిర్యాదు చేసిన ఫలితంగా, విచారించడం జరిగిందని తెలిపారు. ఈ విచారణలో భూమి దళితులకే చెందుతుందని అధికారులు నిర్ధారించడంతో, తప్పుడు డాక్యుమెంట్లతో రహంతుల్లా హైకోర్టులో కేసు వేయడం జరిగిందని తెలిపారు. అయితే రహంతుల్లా వేసిన కేసు డిస్పోస్ కూడా కావడం జరిగిందని తెలిపారు. అనంతరం ఈ భూమి దక్కదని గ్రహించిన రహమతుల్లా, ఎన్నికల నిబంధనల కోడ్ ను ఆసరాగా తీసుకుని, దళితుల భూమిని దౌర్జన్యంగా దున్ని, సాగులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై మండల తహసిల్దార్ నుండి జిల్లా కలెక్టర్ వరకు ఫిర్యాదు చేసినప్పటికీ ఏ స్థాయిలో కూడా అధికారులు స్పందించని కారణంగా, ఈ రిలే నిరాహార దీక్షలను ప్రారంభించినట్లు తెలిపారు. దీక్షలు ప్రారంభం కాగానే రాయచోటి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ నరసింహారెడ్డి చొరవ తీసుకుని, ఆందోళనకారులను జిల్లా కలెక్టర్ వద్దకు తీసుకెళ్లడం జరిగింది. రాయచోటి ఆర్డిఓ ద్వారా విచారణ చేయించి బాదిత దళితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. గుర్రంకొండ మండల తహసిల్దార్ కార్యాలయం వారు కూడా దీక్షల విషయం తెలుసుకొని వెంటనే స్పందించి ఈనెల 23న విచారణకు రమ్మని, బాధిత దళితులకు మరియు ఆక్రమణదారులైన రహమతుల్లా కుటుంబీకులకు నోటీసులు కూడా జారీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ చొరవతో అధికార యంత్రాంగం కదిలిన కారణంగా రిలే దీక్షలను విరమిస్తున్నట్లుగా తెలిపారు. ఈ రిలే నిరాహార దీక్షలలో బాధిత దళిత కుటుంబ సభ్యులు రెడ్డయ్య, పాపులమ్మ లతోపాటు దళిత హక్కుల పోరాట సమితి నేతలు పందరయ్య, పెద్ద గంగయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుతో మహిళ మృతి



రాయల్ జర్నలిజం మదనపల్లి సెప్టెంబర్ 19: పాము కాటేసి మహిళ రైతు మృతి చెందిన విషాద సంఘటన మదనపల్లి మండలంలో గురువారం మధ్యాహ్నం జరిగింది. మృతుని కుటుంబీ కులు, తాలూకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలో నిదుబ్బిగానిపల్లె పంచాయతీ, గొల్లపల్లికి చెందిన శ్రీనివాసులు భార్య రమాదేవి (40), తన వ్యవసాయ బోరు వద్ద పొలం పనులుచేస్తుండగా, కాలిపై పాము కాటేసింది. తీవ్ర అస్వస్థతకు గురైన మహిళా రైతును చికిత్స కోసం 108 సూరి బాదితురాలిని జిల్లా ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందింది...

# హోంగార్డ్స్ పరేడ్‌ను తనిఖీ చేసిన రాయలసీమ రీజనల్ హోంగార్డ్స్ కమాండెంట్



రాయల్ జర్నలిజం మదనపల్లి సెప్టెంబర్ 19:అన్నమయ్య జిల్లా మదనపల్లి డిఎస్పీ గారి కార్యాలయంలోని పరేడ్ మైదానంలో గురువారం హోంగార్డ్స్ కమాండెంట్ మహేష్ కుమార్ హోంగార్డ్స్ పరేడ్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా.. ఆయన మాట్లాడుతూ.. హోంగార్డ్స్ పోలీస్ శాఖతో పాటు పలు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తిస్తున్నారని, పోలీసులతో సమానంగా విధులు నిర్వర్తిస్తూ ఉన్నతాధికారుల ప్రశంశలు అందుకుంటున్నారన్నారు. విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని. ఏదైనా సమస్య వచ్చినప్పుడు వెంటనే సబ్ డివిజన్ హోంగార్డు ఇంచార్జులకు గాని, లేదా రిజర్వ్ ఇన్స్పెక్టర్ కు గానీ, తీవ్రమైన సమస్య ఎదురైనప్పుడు. ఆర్ఐ గారి ద్వారా ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలనిసమస్యను సకాలంలో గుర్తించి వైద్య చికిత్స తీసుకోవాలని ఆయన సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలన్నా రుహోం గార్డ్స్ సంక్షేమానికి చేపట్టిన చర్యలను వివరించారు. హోంగార్డ్స్ కొన్ని సమస్యలను కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ కు విన్నవించగా..ఉన్నతాధికారల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ శ్రీ. బి. చిన్నికృష్ణ గారు.. హోంగార్డ్స్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ. జి. వెంకటాచలపతి గారు. మదనపల్లి సబ్ డివిజన్ హోంగార్డ్స్ ఇంఛార్జి హెడ్ కానిస్టేబుల్ రమేష్. హోంగార్డ్స్ పాల్గొన్నారు..

# స్వచ్ఛత లేని అంగళ్లు

## అధికారులు ఫోటోలకు ఫోజులు



కురబలకోట రాయల్ జర్నలిజం :-అంగళ్లు లో ఇదేనా స్వచ్ఛత...?అధికారు లు ఎక్కడపోయారో అంటున్న స్థానికులు ప్రభుత్వం ప్రవేశపెట్టింది కదా.. మొక్కుబడిగా కార్యక్రమం చేసేసి ఫోటోలు తీసుకోవటమేనా స్వచ్ఛత హి.. కార్యక్రమమంటే..? వాస్తవ పరిస్థితులు అధికారులకు కనిపించవా? సుమారు వారం రోజులుగా అంగళ్ళు సమీపంలో మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎదురుగా జాతీయ రహదారిపై మురుగునీరు ప్రవహిస్తోంది. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. అధికారులు మేల్కోరా..?

# ములకలచెరువులో స్వచ్ఛతహి సేవా కార్యక్రమం



రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 19 ములకలచెరువు : మండల కేంద్రమైన ములకలచెరువు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. పాఠశాల పరిసరాలను ఆహ్లాదకర వాతావరణంలో విద్యను ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. ఇంటి పరిసరాలను సైతం ఇలా పరిశుభ్రంగా ఉంచుకుంటాము పాఠశాల ఆవరణ ను సైతం అలా ఉంచుకునేందుకు ప్రతి విద్యార్థి ముందుండాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై, పురవీధుల గుండా , విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ రెడ్డి, ఉపాధ్యాయ బృందం,ఏపీఎం హరి, సర్పంచ్ రహమాతాబి, సంఘమిత్రలు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిర్వహించాలి



రామసముద్రం.సెప్టెంబర్ 19 రాయల్ జర్నలిజం: ఇంటి పరిసరాలు,వీధులు, కాలువలు పరిశుభ్రంగా ఉంచుకొని తద్వారా పర్యావరణ పరిరక్షణలో పాలుపంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల పరిషత్ పరిపాలనా అధికారి రమణ పేర్కొన్నారు. మండలం లోని చౌక్కాండ్లపల్లె పంచాయతీ లో గురువారం నిర్వహించిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి ఆవరణలో ఖాళీ ప్రదేశం ఉంటే అక్కడ మొక్కలు నాటి వాటిని పరిరక్షణకు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణంను కాపాడుకోవాలని లేదంటే ప్రపంచంలో జీవకోటికి ప్రమాదమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో,పంచాయతీ కార్యదర్శి జి రెడ్డిశేఖర్,గోవర్ధన రాజు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ వెంకటసుబ్బయ్య




రామసముద్రం.సెప్టెంబర్ 19 రాయల్ జర్నలిజం: అన్నమయ్య జిల్లా మండల కేంద్రం లో ని కర్ణాటక భార్డర్ లో వాహనాలు తనిఖీ నిర్వహించారు.. గురువారం రాత్రి కర్ణాటక భార్డర్ వాహనా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై తెలిపారు.వాహనాలు తనిఖీ లో పాల్గొన్నా ఎస్సై వెంకటసుబ్బయ్య, హెడ్ కానిస్టేబుల్ గంగిరెడ్డి, కిరణ్, కిరణ్ యాదవ్ పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రా- లక్ష్య సాధనకు ప్రణాళిక: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




రాయల్ జర్నలిజం రాయచోటి, సెప్టెంబర్ 19:వ్యవసాయ అనుబంధ, పరిశ్రమలు, విద్య, వైద్య తదితర రంగాల్లో 15 శాతం వృద్ధిరేటు సాధించేలా స్వర్ణాంధ్రా-2047 లక్ష్య సాధనకు జిల్లా,మండల స్థాయి ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిరభ్ కుమార్ ప్రసాద్ స్వర్ణాంధ్రా ఏ 2047 జిల్లా,మండల స్థాయి ప్రణాళికల రూపకల్పనపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్రా ఏ2047 లక్ష్య సాధనలో భాగంగా జిల్లా, మండల స్థాయి ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. 15 శాతం వృద్ధిరేటు సాధించేలా ఈ ప్రణాళికలు ఉండాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో, పరిశ్రమలు, మానవ వనరులు, వైద్య విధానం, నైపుణ్య అభివృద్ధి లక్ష్యాలు,సంక్షేమం తదితర శాఖల్లో ఆచరణ సాధ్యం అయ్యే విధంగా, మరింత అభివృద్ధి సాధించే ప్రణాళికలు ఉండాలన్నారు. మన జిల్లాలో అరటి, బొప్పాయి, మామిడి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, మార్కెటింగ్ అవకాశాలు పెంపొందించడం, తదితర అంశాలతో అభివృద్ధి ఎలా సాధించవచ్చు అని ఆలోచించి ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. 100 రోజులు, వార్షిక, ఐదేళ్ళ ప్రణాళికలతో ప్రతి శాఖ ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రణాళికలను రూపొందించేటపుడు ఆయా శాఖల కార్యక్రమాలు ఆచరణ సాధ్యంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో రమణారెడ్డి, డిపిఓ ధనలక్ష్మి, డ్వామా పీడీ మద్దిలేటి, డి ఆర్ డి ఎ పి డి సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్యా కు ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టిడిపి నాయకులు



అమరాపురం రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 19:సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం హేమావతి మసీదు వీధిలో శ్రీ విద్యా గణపతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బొజ్జ గణపయ్య కు మండల టిడిపి కన్వీనర్ గణేష్ మరియు నాయకుల తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జన కార్యక్రమం ఏర్పాట్లలో వారు పాల్గొన్నారు. యువకులు ఉత్సాహంగా పురవీధుల గుండా తిప్పుతూ స్వామిపై పాటలు పాడుతూ నృత్యం చేసిన దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రచార ప్రత యాత్రలో స్వామివారిని ప్రత్యేక అలంకరణ తో అంగరంగ వైభోగంగా డెకరేషన్లతో విగ్రహ మూర్తిని ఏర్పాటు చేసుకొని పురవీధుల గుండా తిప్పారు. ఈ సందర్భంగా వినాయక కమిటీ సభ్యులు గ్రామ పెద్దలకు, ముఖ్యులకు సాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం డీజే తో సినిమా పాటలతో నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా హాజరైన గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం స్థానిక చెరువు కుంటలో స్వామివారిని నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్స్ శివ రుద్రప్ప, మాజీ జెడ్పిటిసి కె నరసింహమూర్తి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మాజీ సర్పంచ్ కుమార్ స్వామి, హెూటల్ లక్ష్మజ్జి సిద్దేశ్వర మరియు భక్తులు అధిక సంఖ్యలో,మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# రామసముద్రంలో మెడికల్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన డ్రగ్ ఇన్స్పెక్టర్ కేశవరెడ్డి



రామసముద్రం.సెప్టెంబర్ 19రాయల్ జర్నలిజం : మండలంలో రామసముద్రం చెంపకూర్ లో మెడికల్ షాపులను మదనపల్లె డ్రగ్ ఇన్స్పెక్టర్ కేశవరెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మందులు కొనుగోళ్లు,అమ్మకాలకు సంబంధించిన రికార్డులు,మందుల తయారీ తేదీ,కాలవ్యవది తేదీ లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందుల అమ్మకందారులు మత్తు మందు లను ఎంబీబీఎస్ డాక్టర్ ల సలహాలు సూచనల మేరకే ఇవ్వాలని,చిన్నపిల్లలకు మందులు అమ్మరాదని,మందులు కొనుగోలు చేసిన వ్యక్తి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని పర్మాసిస్ట్ లకు సూచించారు. నకిలీ మందులు,కాలం తీరిన మందులు అమ్మితే లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా కేసులు నమోదు చేస్తామని కేశవరెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ షాపులు నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఇసుక బుకింగ్ మరింత సులభతరం: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయల్ జర్నలియం రాయచోటి, సెప్టెంబర్ 19 :-నూతన ఇసుక పాలసీ ప్రకారం ఇసుక ఉచితంగా, సులభంగా బుక్ చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం శాండ్ బుకింగ్ పోర్టల్ ను అమలులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. గురువారం అమరావతి నుండి నూతన ఇసుక పాలసీ ప్రకారం ఉచితంగా ఇసుకను పొందేందుకు రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ వారు ప్రత్యేకంగా రూపొందించిన ఎపి శాండ్ పోర్టల్ (https://www.sand. ap.gov.in) ను వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి డిఆర్ఓ సత్యనారాయణ, సంబంధిత అధికారులు హాజరయ్యారు.ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం.. ఎపి శాండ్ పోర్టల్ ద్వారా సులభతరంగా ఇసుకను ఎలా బుక్ చేసుకోవాలి అనే అంశాల పై జిల్లా జిల్లా కలెక్టర్ క్లుప్తంగా వివరించారు. వినియోగదారులకు ఉచితంగా ఇసుకను ఇవ్వడమే కాదు, వారు కోరుకుంటే ఆ ఇసుకను వారి ఇంటివద్దకే డెలివరీ చేసే సదుపాయాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఇందు కోసం వారు కేవలం రవాణా మరియు నిర్వహణ ఖర్చులను మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలుపుతూ నూతన ఇసుక పాలసీ, సాండ్ బుకింగ్ కు సంబందించిన సందేహాలను కూడా వివరించారు.ఉచితంగా ఇసుకను పొందడానికి ప్రజల సౌకర్యార్థం గనులు మరియు భూగర్భ శాఖ, ఆంధ్రప్రదేశ్ వారిచే ప్రత్యేకంగా రూపొందించబడిన ఏపీ శాండ్ పోర్టల్ ద్వారా బుక్ చేసుకోవాలన్నారు. ఇసుక అవసరమైన వారు ముందుగా ఈ పోర్టల్లో లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. లాగిన్ అయ్యాక అందులో దరఖాస్తు దారు తమ ప్రాజెక్టు సైట్/ నిర్మాణ సైట్ లొకేషన్ వివరాలు మరియు GPS కోఆర్డినెట్స్ ని పొందుపరచాల్సి ఉంటుంది.వినియోగదారులు పొందుపరచిన వివరాల ప్రకారం మీకు అవసరమైనంత ఇసుకను మీకు దగ్గర్లోని ఏ ఇసుక సరఫరా కేంద్రం నుంచయినా పొందేలా అనుమతి ఇస్తారు.వినియోగదారులు ఆన్లైన్లో ఇసుక కోసం ఆర్డర్ బుక్ చేసుకున్న 1 లేదా 2 పని దినాలలో ఇసుకను మీ ఇంటికే సరఫరా చేయడం జరుగుతుంది.దరఖాస్తుదారు కోరినట్లు అర్డర్ చేసిన ఇసుకను వారి ఇంటి వద్దకే రవాణ చేస్తారు. అయితే ఇసుక సరఫరా కేంద్రం నుండి తమ ఇంటిక్ మధ్య దూరానికి సంబంధించిన రవాణ చార్జీలను వినియోగదారులే భరించాల్సి ఉంటుంది. వినియోగదారులు వారికి దగ్గరలో ఉన్న గ్రామ/వార్డు సచివాలయంలో కూడా ఇసుకను ఆర్డర్ చేయవచ్చు. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇసుక బుకింగ్ ఆర్డర్స్ తీసుకోడం జరుగుతుంది. కేవలం ఆన్లైన్ పెమెంట్స్ మాత్రమే అంగీకరించబడతాయి.తమ వాహనం ద్వారానే ఇసుక రవాణా చేయాలని తమ ఆసక్తిని తెలియజేస్తూ వారి వాహనాన్ని GPS డి వై సీ తో అనుసంధానం చేయించుకోవాల్సి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ప్రకారం ఇసుక రవాణాకు సంబంధించి ఛార్జీలు నిర్ణయించబడ్డాయిఈ రవాణా చార్జీలపైన మరింత సమాచారం కోసం ఏపీ శాండ్ పోర్టల్ ద్వారా సందర్శించవచ్చు. ఇసుక రవాణా డెలివరీ కొరకు గనులు మరియు భూగర్భ శాఖ వారు ప్రత్యేకంగా ఒక మొబైల్ యాప్ ను అందుబాటులోకి తెచ్చారు. తమ వాహనానికి ఇసుక డెలివరీ కేటాయింపు చేసినప్పుడు మీ మొబైల్ యాప్ కి సందేశం కూడా వస్తుంది.వినియోగదారులు ఆ ఇసుకను డెలివరీ చేయడానికి అంగీకరించినచో, ఆ ఇసుక ఏ ప్రాంతానికి, ఎవరికి డెలివరీ చేయాలి, ఎంత ఛార్జీలు, మరియు ఇసుక సరఫరా కేంద్రంకు తమ వాహనం ఏ సమయానికి రావాలి అనే విషయాలను కూడా తెలియపరచడం జరుగుతుంది. ఇసుక కేటాయింపులన్ని కూడా మొబైల్ యాప్ ద్వారా మాత్రమే జరుగుతాయి. ఉదయం 6 గంటల నుండి కేటాయింపులు మొదలవుతాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక సరఫరాకు సంబంధించి ఎలాంటి సందేహాలు వున్నా జిల్లా స్థాయి శాండ్ కమిటీ, జిల్లా భూగర్భ గనుల శాఖ, కార్యాలయంలో కానీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన "కస్టమర్ సపోర్ట్ నెంబర్ : 1800 425 6037" కు కాల్ చేసిగానీ సంప్రదించవచ్చునన్నారు.

# అంగన్వాడీ లపై రాజకీయ వేధింపులు ఆపాలని సీడీపీఓ ఆఫీస్ వద్ద ధర్నా



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 19: రాయచోటి రాజకీయ కారణాలతో,అకారణంగా తొలగించిన అంగన్వాడీ వర్కర్ యన్ అర్ జానకి ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏపీ అంగన్వాడీ వర్కర్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పి. శ్రీనివాసులు పేర్కొన్నారు.గురువారం అంగన్వాడీ వర్కర్ జానకి ని రాజకీయ వేధింపులతో తొలగించడాన్ని నిరశిస్తూ ప్రాజెక్ట్ లోని వర్కర్లు రాయచోటి లో సీఐటీయూ ఆధ్వర్యంలో సీడీపీఓ ఆఫీస్ వద్ద కదంతొక్కారు. ఉద్యోగ భద్రతకై నినదించారు. రాజకీయ కారణాలతో తొలగించిన జానకి ని బేషరతుగా విధులలోకి చేర్చుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సీడీపీఓ కి అందించారు.ఈ ధర్నాని ఉద్దేశిస్తూ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమినేతలు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి నేడు అధికారంలోకి రాగానే ఉద్యోగులను తొలగిస్తూ జగన్ అడుగుజాడల్లోనే నడుస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉద్యోగులను మార్చడ%శీ% రాజకీయ కారణాలతో తొలగించిన జానకిని విధులలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. 30 సంవత్సరాలనుండి ఎంతో క్రమశిక్షణ తో డ్యూటీ చేస్తున్న కేవలం జానకి భర్త వైసిపి ఏజెంట్ గా కూర్చున్నాడనే కారణం తో తప్పుడు మెమోలు ఇస్తూ వర్కర్లను బెదిరిస్తున్నారని తెలిపారు. అధికారులతో సరిగా వ్యవహరించందుకు వర్కర్ కడుపు కొట్టడం సరైనది కాదన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ. రామాంజులు అంగన్వాడీ సంఘం కార్యదర్శి భాగ్యలక్ష్మి ఖాజాబీ విజయమ్మ అరుణ సుమలత రమణమ్మ రెడ్డెమ్మ ఉమా శైలజ జలజ అంజలి పద్మజ జయమ్మ శంకరమ్మ సీఐటీయూ నాయకులు మాధవయ్య లు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వానికి నూరు రోజులు



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 19: చంద్రబాబు ఆలోచన ఆచరణ భావితరాల భవిష్యత్తును ఆలోచించుకొని విజన్ లాంటి నాయకుడు చంద్రబాబు నాయుడు ని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం నియోజకవర్గం పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. ఈరోజు పార్టీ కార్యాలయంలో ప్రజా పాలనకు నూరురోజులు కాబట్టి ఏపీకి తిరిగి ప్రాణం పోసిన నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రజలు ఏ సమయంలో వచ్చిన వారికి అందుబాటులో ఉంటూ కష్టాలు తీరుస్తున్న గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తొలి నూరు రోజుల్లోనే ప్రజల నుండి జేజేలు అందుకుంటున్నారని తెలియజేస్తూ పార్టీ కార్యాలయం నందు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు తినిపించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వైసిపి హయాంలో పాలనలో ప్రజలు విసిగిపోయారని ఇప్పుడు హాయిగా నిద్ర పోతున్నారని ఎక్కడ కూడా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కచ్చ పూరిత చర్యలు లేవన్నారు ఒకటవ తేదీనే ఉద్యోగస్తులకు జీతాలు ఎలా అందుతున్నాయో అలాగే పెన్షన్లు 4000 రూపాయలు అందరికీ అందుతున్నాయి అన్నారు ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు అందుతున్నాయి అన్నారు అన్నా క్యాంటీన్లు కూడా రాష్ట్రమంతా తెరిచారని అందరూ చంద్రబాబు నాయుడు గారికి దీవెనలు ఇస్తున్నారని తెలిపారు జగన్ రెడ్డి ఖజానా ఖాళీ చేసినా కూడా నిధులు లేకపోయినా 100 రోజుల్లో అద్భుత పాలన అందించారు మొట్టమొదటిసారిగా 7000 పెన్షన్ ఇవ్వడం కూడా ఒక చారిత్రాత్మకమన్నారు ఇంతవరకు దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇవ్వలేదన్నారు. ఈ విషయాలు ఎన్ని వైసిపి నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలి అన్నారు .ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ విష్ణువర్ధన్ రెడ్డి గవర్నర్ ఫంక్షన్ ప్యాలెస్ జాఫర్ అలీ తెలుగుదేశం పార్టీ నాయకులు బసిరెడ్డి శివారెడ్డి రవి జయరాం చిన్న కృష్ణారెడ్డి మైనుద్దీన్ రఫీ అత్తర్ జావీద్ మురళి అమీర్ భాష తాజ్ సాంబ శివారెడ్డి అశోక్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి పార్టీ కార్యకర్తలకు సుగవాసితోనే న్యాయం



సిద్ధవటం రాయల్ జర్నలిజం సెప్టెంబర్19: రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా సుగవాసి బాలసుబ్రమణ్యం కేటాయించడం కార్యకర్తలకు శుభ పరిమాణమని తెదేపా నేతలు ఆకుల పల్లె సుబ్బరాయుడు ఎద్దుల శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలియజేశారు పార్టీ ఓటమి చెందిన వ్యక్తులకే ఇన్చార్జిగా ప్రకటించడం తెలుగుదేశం పార్టీలో ఎప్పటినుండో వస్తున్న ఆలువాయితీ అని తెలియజేశారు సుగవాసి బాలసుబ్రమణ్యం కుటుంబం ఉమ్మడి కడప జిల్లాలో ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న కుటుంబమని అలాంటి కుటుంబం నుండి పోటీ చేసిన వ్యక్తి సుగవాసి బాలసుబ్రమణ్యం పై కొంతమంది ఓర్వలేని రాజకీయాలు చేయడం తగదని బలిజల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి పై బురద చల్లడం అందరూ గమనిస్తూ ఉన్నారని రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా బలిజ సామాజిక వర్గానికి చెందిన సుగవాసి బాలసుబ్రమణ్యం ఇన్చార్జి కేటాయించడం బలిజల పై పార్టీకి ఉన్న విషయం మరోసారి రుజువు అయిందని అన్నారు

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి

## ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్



రాయల్ జర్నలిజం,బాపట్ల, సెప్టెంబర్ 19 : స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో అధికారులు ప్రణాళికలు రూపొందించి చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర రాజధాని నుంచి గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ లు హాజరయ్యారు.స్వర్ణాంధ్ర జిల్లా విజన్ ప్లాన్ అక్టోబర్ 15వ తేదీ నాటికి రూపొందించాలని ఏపీ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా మండల స్థాయిలో ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలని ఆదేశించారు. ఇదే క్రమంలో స్వర్ణాంధ్ర కొరకు రానున్న ఐదేళ్లకు వార్షిక ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రతి ఏటా లక్ష్యం ఏంటో వార్షిక ప్రణాళికలో... పొందుపరుస్తూ డాక్యుమెంటరీ సిద్ధం చేయాలన్నారు. తీర ప్రాంతాలున్న జిల్లాల్లో మత్స్య సంపద వృద్ధిని ఉటంకిస్తూ ప్రణాళికలు ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో సమావేశమై మాట్లాడారు. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా విజన్ కొరకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రూపొందించే విజన్ డాక్యుమెంట్ ను ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రణాళికలో ప్రజల సూచనలు, సలహాలను స్వీకరించాల న్నారు. ప్రజా సంబంధమైన వార్షిక ప్రణాళిక ఉండాలని, ప్రజలు భాగస్వాముల య్యేందుకు క్యూ ఆర్ కోడ్ అందుబాటులోకి తెస్తామన్నారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, ప్రభుత్వ కార్యాలయాలు, తదితర ముఖ్య సెంటర్లలో క్యూ ఆర్ కోడ్ ఉంచుతామన్నారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయగానే ప్రజల అభిప్రాయాలను పొందుపరచవచ్చ న్నారు. అన్ని కళాశాలలోని విద్యార్థులకు విజన్ డాక్యుమెంట్ అందేలా చూడాలన్నారు. తదుపరి విద్యార్థులకు క్విజ్, వకృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. సాంకేతిక రంగంపై అవగాహన లేని వారి కొరకు అన్ని ఎండీవో కార్యాలయాలలో డ్రాప్ బాక్సులు ఉంచాలన్నారు. ఈనెల 31వ తేదీలోగా గ్రామ, వార్డు సభలు నిర్వహించి మండల స్థాయిలో విజన్ డాక్యుమెంట్ రూపొందించాలన్నారు. అక్టోబర్ 15వ తేదీ నాటికి జిల్లా స్థాయిలో డాక్యుమెంటరీ పూర్తి చేయాలని ఆదేశించారు.బాపట్ల జిల్లాలో తీర ప్రాంతం అభివృద్ధిపై ప్రణాళికలు ఉండాలని కలెక్టర్ చెప్పారు. ఆక్వా, వ్యవసాయ, పర్యాటక రంగాలపై సమగ్ర ప్రణాళిక ఉండాలని సూచించారు. ఆక్వా సాగు, ఆక్వా పార్కు, ప్రాసెసింగ్ యూనిట్లు, బీచ్ టూరిజం, చేనేత పార్కు అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన వంటి అంశాలను ఇందులో జోడించాలన్నారు. పురుగు మందులు లేని వ్యవసాయ ఉత్పత్తుల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆ ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేలా ప్రణాళికలు ఉండాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కడుపునొప్పి తాళలేక విషం తాగి వ్యక్తి ఆత్మహత్య



అమరాపురం రాయల్ జర్నలిజం: మండల పరిధిలోని బసవనపల్లి గ్రామపంచాయతీ ఉప్పార్లపల్లి గ్రామానికి చెందిన యువ రైతు ఆనందప్ప (30) కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల మేరకు గత ఆరు నెలల నుండి కడుపునొప్పి తో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కడుపునొప్పి గురువారం ఉదయం చాలా ఎక్కువ కావడంతో ఆసుపత్రికి పోయి వస్తానని చెప్పి మధ్యాహ్నం కడుపునొప్పి తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తల్లి హనుమక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత, ప్రథమ చికిత్స పై అవగాహన



రాయల్ జర్నలిజం,బాపట్ల, సెప్టెంబర్ 19 : స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా 3వ రోజు మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం బాపట్ల పురపాలక సంఘం కార్యాలయం నందు పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత, ప్రథమ చికిత్స గురించి హెల్త్ ఆఫీసర్ మౌనిక అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం నందు తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు. గొలపల శ్రీనివాసరావు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, సానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయం శానిటేషన్ సెక్రటరీ లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# సంపత్ గణపతి పరివార్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు ఆర్థిక సహాయం




రాయల్ జర్నలిజం,బాపట్ల, సెప్టెంబర్ 19 : బాపట్ల సంపత్ గణపతి పరివార్ వారందరూ కలిసి వరద బాధితులకు మేము సైతం అండగా ఉంటామని ముందుకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కు 33,333వేల రూపాయలు చెక్కును బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కి అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, సంపత్ గణపతి పరివార్ కన్వీనర్ బాబు నాగేంద్ర ,బిఎస్ నారాయణ భట్ ,సిహెచ్ శ్రీరామ శర్మ , గూడ భట్ మామిడి రాజశేఖర్ , భీమా లీలా కృష్ణ , బుద్ధరాజు వెంకట లక్ష్మి వరప్రసాద్ బూర్లె భాగ్యలక్ష్మి భ్రమరాంబ మామిడి పద్మజ కొత్ర శ్రీదేవి కూనపురెడ్డి రామ తులసమ్మ, కొమ్మినేని ఉష, సరిత, భాను, దేవాదాయ ధర్మాదాయ తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

# వైసీపీ నాయకుడు పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



రాయల్ జర్నలిజం,బాపట్ల, సెప్టెంబర్ 19 : కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు గడిచిన సందర్భంగా ప్రభుత్వం ప్రజలందరికీ సుభిక్ష పాలన అందిస్తుంటే బాపట్ల పట్టణానికి చెందిన వైసీపీ నాయకుడు జోగి రాజా పని కట్టుకుని ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నారని బాపట్ల పార్లమెంట్ టిడిపి యువత ప్రధాన కార్యదర్శి ఆదే వంశీ తెలిపారు.గురువారంహౌపట్టణ సీఐ అహ్మద్ జానీ కు లిఖితపూర్వకంగా జోగి రాజా పై ఫిర్యాదు చేశారు.అనంతరం ఆదే వంశీ మీడియాతో మాట్లాడుతూ బాపట్ల లో రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి అక్రమంగా వసులు చేస్తున్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో అవుట్ సోర్సింగ్ హౌపద్ధతిలో తన అనుచరులను పెట్టుకొని కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని జోగి రాజా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ సంస్థల పై తప్పుగా ప్రచారం చేస్తున్న జోగిరాజ పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.జోగి రాజా గత వైసీపీ ప్రభుత్వం లో ప్రస్తుత ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పై ఇష్టానుసారంగా సోషల్ మీడియా వేదికగా దుర్భాషలాడిన అవేమి పట్టించుకోకుండా బాపట్ల ప్రజల అభ్యున్నతి సంక్షేమం తమ కర్తవ్యం అంటూ అనునిత్యం పాటుపడుతున్న ఎమ్మెల్యే పై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. జోగి రాజా పై కేసు నమోదు చేసి తక్షణమే చర్యలు తీసుకో కుంటే ఉన్నతాధికా రులను కలుస్తామని ఎస్సీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 32వ వార్డు ప్రెసిడెంట్ ఐనంపూడి షాలెం రాజు, పట్టణ బీసీ సెల్ సెక్రెట రీ అంకాల శ్రీనివాస్ యాదవ్ , మార్పు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలి




రాయల్ జర్నలిజం,బాపట్ల, సెప్టెంబర్ 19 : ఉచిత ఇసుక విధానం సమర్థంగా నిర్వహించడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఉచిత ఇసుక విధానం కొరకు రూపొందించిన ఆన్ లైన్ బుకింగ్ ను వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర రాజధాని నుంచి గురువారం ప్రారంభించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ లు హాజరయ్యారు. స్నేహపూర్వకమైన ప్రభుత్వం కనుక వినియోగదారులందరికీ ఉచిత విధానం అందుబాటులోకి తెచ్చామని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారు. ఎవరైనా ఎక్కడి నుంచైనా ఇసుకను ఆన్ లైన్ లో బుక్ చేసుకోవచ్చన్నారు. పర్యవేక్షణ లేకపోతే ఇసుక అక్రమ తవ్వకాలతో భూగర్భ జలాలు దెబ్బతింటాయని గుర్తించామన్నారు. ఇసుక అక్రమ రవాణా, తవ్వకాలు అరికట్టడానికే కొన్ని నిబంధనలు అమలులో ఉంచామన్నారు. ఇసుక తరలించే వాహనాలను ట్రాకింగ్ చేస్తామన్నారు. ఇసుక ఉచితంగా అందుబాటులో ఉందని ప్రజలలో నమ్మకం కల్పిస్తున్నామన్నారు. ఆన్ లైన్ బుకింగ్ చేసుకున్న వారికి స్లాట్ విధానం అమలవుతుందని, ఏ సమయంలో వాహనం వస్తుందో స్పష్టమైన వివరాలు ఉంటాయన్నారు. పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా నుంచి మైన్స్ ఏడి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లే లేరు - జగనే క్లోజ్ చేశారు !

అమరావతి : వాలంటీర్ల వ్యవస్థ ఇప్పుడు ఏపీలో ఉందా అంటే లేదు. జగన్ రెడ్డి హయాంలోనే తీసేశారు. ఆయన హయాంలోనే వాలంటీర్ల గడువు ముగిసింది. పొడిగింపునకు ప్రత్యేక జీవో జారీ చేయలేదు.దీంతో వారి సర్వీసులు ముగిసిపోయినట్లయింది. రాజీనామాల పేరుతో వారితో ఎన్నికల సమయంలో నాటకం ఆడించారు. గత ఏడాది ఆగస్టులో వాలంటీర్లను నియమించుకున్నప్పుడు చేసుకున్న ఒప్పందం పూర్తయిపోయింది. కొనసాగిస్తేనే జీతాలివ్వగలమని అధికారులు చెప్పినా జగన్ రెడ్డి పట్టించుకోలేదు. వాలంటీర్లను ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేయడానికి ఆ ఒప్పందం కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేయలేదు. అంటే గత ఏడాది ఆగస్టుతోనే వాలంటీర్ల వ్యవస్థ మూతబడిపోయింది. వాలంటీర్లు అంతా తమ పార్టీ వారేనని వైసీపీ నేతలు చెప్పుకుంటారు. అంతే కాదు వారందర్నీ జగన్ రెడ్డి సొంత రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారు. స్థానిక ఎన్నికల సమయంలో ఓటర్లను బెదిరించడానికి కూడా ఉపయోగించుకున్నారు. ఇక సాధారణ ఎన్నికల సమయంలో చెప్పాల్సిన పని లేదు. ఐదేళ్ల పాటు ప్రజాధనం రూ. ఐదు వేలు ఇచ్చి వారితోనే తన సాక్షి పత్రికకు వందల కోట్లు దోచి పెట్టుకుని ఎంత అరాచకం చేయాలో అంత చేశారు. కానీ వారి భవిష్యత్ కు గ్యారంటీ ఇవ్వలేకపోయారు. రాజకీయ చాన్సులిస్తానని.. అదనీ..ఇదనీ అదరగొట్టారు కానీ.. వారి కుటుంబాలకు భరోసా ఇవ్వలేకపోయారు. చివరికి ప్రభుత్వం మారితే సమస్యలు వస్తాయని తెలిసినా.. వారికి పొడిగింపు జీవోలు కూడా ఇవ్వలేదు.వాలంటీర్లకు ఎలాంటి అవకాశాలు కల్పించాలన్నదానిపై ప్రభుత్వం ఇప్పుడు కసరత్తు చేస్తోంది. మొత్తం రెండున్నర లక్షల మంది వాలంటీర్లు ఉన్నారు. వైసీపీ కోసం రాజీనామాలు చేసి ఆ పార్టీ కోసం పని చేసిన వారి సంఖ్య లక్ష వరకూ ఉంటుంది. మిగిలిన వారు రాజీనామాలకు నిరాకరించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుండి వారికేమీ పనులు చెప్పడం లేదు. అందుకే జీతాలు రావడం లేదు. చాలా మంది వాలంటీర్లు తమకు చేతనైన పనులు చేసుకుంటున్నారు. రాజీనామాలు చేయని వారికి మూడు నెలల జీతాలు ఇచ్చే ప్రతిపాదన కేబినెట్ లో చర్చించినప్పటికీ.. వారి సేవలు పొడిగింపుపై ఉత్తర్వులు లేనందున ఏ ఖాతాలో ఇచ్చినా అది చట్టవిరుద్ధమే కాబట్టి.. ఏ చేయాలన్నదానిపై పరిశీలన చేయాలని నిర్ణయించారు.జగన్ రెడ్డి తనను నమ్ముకున్న వాళ్లందర్నీ ముంచారు. చివరికి వాలంటీర్లను కూడా. అంతిమంగా ఆయన స్వార్థం చేసుకున్నారు.. తన కోసం పని చేసిన వారందర్నీ డ్రైనేజీలో కలిపేస్తున్నారు

# ప్రపంచంలో ఈ ముగ్గురు పాస్‌పోర్ట్ లేకుండా ఏ దేశానికైనా వెళ్లొచ్చు.. ఎవరో తెలుసా?



అమరావతి :యు లగిల్ పాస్‌పోర్ట్ సిస్టమ్ ప్రారంభించి 102 సంవత్సరాలు. రాష్ట్రపతి నుంచి ప్రధానమంత్రి వరకు ప్రభుత్వ అధికారులు ఒక దేశం నుంచి మరో దేశానికి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా దౌత్యపరమైన పాస్‌పోర్టును కూడా తీసుకెళ్లాలి.భూమిపై 200 కంటే ఎక్కువ దేశాలు ఉన్నందున, ఈ ముగ్గురు వ్యక్తులకు మాత్రమే పాస్‌పోర్ట్ అవసరం లేని ప్రత్యేక హక్కు ఉంది.విదేశాలకు వెళ్లినప్పుడు వారి పాస్‌పోర్టుల గురించి ఎవరూ అడగరు. బదులుగా, వారికి అదనపు ఆతిథ్యం మరియు పూర్తి గౌరవం ఇవ్వబడుతుంది. ఒక దేశంలోని పౌరుడు మరొక దేశానికి వెళ్లినప్పుడు, అతని వద్ద బలమైన పత్రాలు ఉండాలని మునుపటి కాలంలో ప్రపంచ దేశాల మధ్య ఎటువంటి ఒప్పందం లేదు. మొదటి ప్రపంచ యుద్ధం సమయంలోనే ప్రతి దేశం పాస్‌పోర్ట్ లాంటి విధానాన్ని రూపొందించడం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం ప్రారంభించింది.1920లో అకస్మాత్తుగా అంతా మారిపోయింది. అక్రమ వలసదారులు తమ దేశంలోకి రాకుండా ప్రపంచవ్యాప్తంగా పాస్‌పోర్ట్ లాంటి వ్యవస్థను రూపొందించడానికి యునైటెడ్ స్టేట్స్ చొరవ తీసుకుంది. లీగ్ ఆఫ్ నేషన్స్‌లో దీనిపై తీవ్ర చర్చ జరిగింది. 1924లో, యునైటెడ్ స్టేట్స్ తన కొత్త పాస్‌పోర్ట్ విధానాన్ని ప్రవేశపెట్టింది.ఇప్పుడు మరొక దేశానికి వెళ్లే వ్యక్తికి పాస్‌పోర్ట్ అధికారిక గుర్తింపు కార్డుగా మారింది. అందులో అతని పేరు, చిరునామా, వయస్సు, ఫోటోగ్రాఫ్, పౌరసత్వం మరియు సంతకం ఉన్నాయి. అతను సందర్శించే దేశానికి వ్యక్తి యొక్క గుర్తింపును గుర్తించడానికి ఇది ఒక సాధారణ పద్ధతిగా మారింది. అన్ని దేశాలు ఇప్పుడు ఈ-పాస్‌పోర్ట్‌లను జారీ చేసే స్థాయికి ఈ ప్రక్రియ పురోగమించింది.

### 3 ప్రత్యేక వ్యక్తులకు మాత్రమే మినహాయింపు

ప్రపంచంలో ఎక్కడికీ వెళ్లడానికి పాస్‌పోర్ట్ అవసరం లేని ఆ 3 ప్రత్యేక వ్యక్తులు ఎవరో తెలుసుకోండి. బ్రిటన్ రాజు, జపాన్ రాజు మరియు రాణికి ఈ ప్రత్యేక హక్కు ఉంది. చార్లెస్ బ్రిటన్ రాజు కావడానికి ముందు ఈ అధికారాన్ని దివంగత క్వీన్ ఎలిజబెత్ నిర్వహించారు.చార్లెస్ బ్రిటన్ రాజు అయిన వెంటనే, అతని కార్యదర్శి తన దేశ విదేశాంగ కార్యాలయం ద్వారా అన్ని దేశాలకు ఒక పత్రాన్ని పంపాడు. కింగ్ చార్లెస్ ఇప్పుడు బ్రిటిష్ రాజకుటుంబానికి అధిపతి. కాబట్టి ఆయనను పూర్తి గౌరవంతో ఎక్కడికైనా వెళ్లనివ్వాలి. ఎలాంటి అడ్డంకి ఉండకూడదు. ఇలా అన్ని దేశాలకు సందేశం పంపబడింది.బ్రిటిష్ చక్రవర్తికి ఈ హక్కు ఉండగా, అతని భార్యకు లేదు. వారు వేరే దేశానికి వెళ్లినప్పుడు వారి కాన్సులర్ పాస్‌పోర్ట్‌ను తమ వద్ద ఉంచుకోవాలి. అదేవిధంగా, రాజకుటుంబానికి చెందిన ముఖ్యమైన సభ్యులు కూడా దౌత్యపరమైన పాస్‌పోర్ట్‌లను కలిగి ఉండటానికి అర్హులు. ఈ రకమైన పాస్పోర్ట్ యొక్క హోల్డర్ ప్రత్యేక శ్రద్ధ మరియు గౌరవం ఇవ్వబడుతుంది.ఎలిజబెత్ రాణిగా ఉన్నప్పుడు ఆమెకు ఈ పాస్‌పోర్ట్ ప్రత్యేక హక్కు ఉంది. కానీ ఆమె భర్త ప్రిన్స్ ఫిలిప్ తప్పనిసరిగా దౌత్య పాస్‌పోర్ట్ కలిగి ఉండాలి. బ్రిటన్‌లో, రాజ సింహాసనంపై కూర్చున్న వ్యక్తికి మొదటి గౌరవం ఇవ్వబడుతుంది. రాణి భర్తను జీవితానికి యువరాజు అని కూడా అంటారు.

### జపాన్ చక్రవర్తి మరియు మహారాణి

ఇప్పుడు జపాన్ చక్రవర్తి మరియు సామ్రాజ్ఞి ఈ అధికారాన్ని ఎలా పొందారో తెలుసుకుందాం. జపాన్ ప్రస్తుత చక్రవర్తి నరుహిటో. అతని భార్య మసాకో ఓవాటా జపాన్ సామ్రాజ్ఞి. అతని తండ్రి అకిహిటో చక్రవర్తి పదవికి రాజీనామా చేసిన తర్వాత అతను ఆ పదవిని చేపట్టాడు. అతని తండ్రి జపాన్ చక్రవర్తిగా ఉన్నంత కాలం, అతను మరియు అతని భార్య పాస్‌పోర్ట్‌లను కలిగి ఉండవలసిన అవసరం లేదు. 88 ఏళ్ల అకిహిటో 2019 వరకు జపాన్ చక్రవర్తి. ఆ తర్వాత చక్రవర్తిగా పదవీ విరమణ చేయాలని నిర్ణయించుకున్నాడు. కాబట్టి, ఇప్పుడు వారు విదేశాలకు వెళ్లేటప్పుడు కాన్సులర్ పాస్‌పోర్ట్‌ను తీసుకెళ్లాలి.1971లో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తన చక్రవర్తి మరియు సామ్రాజ్ఞి కోసం ఈ ప్రత్యేక ఏర్పాటును ప్రారంభించినట్లు జపాన్ ప్రభుత్వ పత్రాలు చూపిస్తున్నాయి. జపాన్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు బ్రిటన్‌లోని కింగ్స్ సెక్రటేరియట్ ముగ్గురు విదేశాలకు వెళితే సంబంధిత దేశానికి ముందుగానే ప్రాజెక్ట్ గురించి సమాచారాన్ని పంపుతాయి.ప్రధానమంత్రి మరియు అధ్యక్షుడు అని మీరు నొక్కిచెప్పినట్లయితే,ప్రపంచంలోని అన్ని దేశాల ప్రధానమంత్రులు మరియు అధ్యక్షులు ఒక దేశం నుండి మరొక దేశానికి ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా పాస్‌పోర్ట్‌లను కలిగి ఉండాలి. వారి పాస్‌పోర్ట్‌లు కాన్సులర్ పాస్‌పోర్ట్‌లుగా ఉంటాయి. గమ్యస్థాన దేశం ఈ నాయకులకు పూర్తి ప్రయోజనాలను అందిస్తుంది. ఈ నాయకులకు భద్రతా తనిఖీలు మరియు ఇతర విధానాల నుండి కూడా మినహాయింపు ఉంది. భారతదేశంలో ఈ హోదాను ప్రధానమంత్రి, రాష్ట్రపతి మరియు ఉపరాష్ట్రపతి కలిగి ఉంటారు.భారతదేశం మూడు రకాల పాస్‌పోర్ట్‌లను అందిస్తోంది. సామాన్యులకు నీలిరంగు పాస్‌పోర్టులు ఉంటాయి. ఉన్నత ప్రభుత్వ అధికారులు మరియు మంత్రుల అధికారిక పాస్‌పోర్ట్‌లు, దౌత్య పాస్‌పోర్ట్‌లు మెరూన్ రంగులో ఉంటాయి. దేశంలోని ప్రధాన మంత్రి, రాష్ట్రపతి మరియు ఉపరాష్ట్రపతికి అత్యంత ప్రాధాన్యత కలిగిన మూడవ పాస్‌పోర్ట్ జారీ చేయబడుతుంది.

# మాజీ సైనికులకు ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు



రాయల్ జర్నలిజం,బాపట్ల, సెప్టెంబర్ 19 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్ట మొదట సారి మాజీ సైనికులకు కూడా ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేయటానికి కాబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి పార్థసారధి తెలియ జేయటం హర్షణీయమని, ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తునట్లు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సేవ చేసే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, శరీర భాగాల నే కాకుండా ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించే సైనికులకు లబ్ధి చేకూర్చే విధంగా నిర్ణయం తీసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి, యువగళ యాత్ర ద్వారా మాజీ సైనికుల బాధలను, సమస్యలను సంపూర్ణంగా గ్రహించిన ఆంధ్ర ప్రదేశ్ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు కి మా మాజీ సైనికుల తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ సైనికుల లో అనేక రకాల కులాలు మతాలకు చెందిన వారితో పాటు వివిధ రాజకీయ పార్టీల కు చెందిన మాజీ సైనికులు కూడా ఉన్నారు అని, అయితే ప్రతి మాజీ సైనికుడు రాజకీయాలకు అతీతంగా మాజీ సైనికుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాన్ని స్వాగతించి ధన్యవాదాలు తెలియ జేయవలసిన అవసరం ఉందని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికులు కూడా మొదటి సారి కార్పొరేషన్ ఏర్పడుతుంది కాబట్టి, ప్రతి ఒక్కరూ సంయమనం పాటించి ప్రభుత్వానికి సహకరించాలి.

# రైతుల ఖాతాల్లో డబ్బులు... ఏపీ ప్రభుత్వ ఉత్తర్వులు



అమరావతి : చంద్రబాబునాయుడు సారథ్యంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తోంది.ప్రధానంగా రైతులు ఉద్యాన పంటలు సాగుచేసేందుకు అవసరమైన రాయితీని ఇచ్చేందుకు, ఆ సాగుకు అవసరమైన పరికరాలను సంబంధిత కంపెనీలచేత ఇప్పించేందుకు ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించింది. కంపెనీల ప్రతినిధులతో అధికారులు మాట్లాడారు. తాజాగా ఉద్యాన పంటలు సాగుచేసే రైతులకు ప్రభుత్వం మరో శుభవార్తను వినిపించింది.


**రూ.6 కోట్ల రాయితీ**

రాష్ట్రంలోని హార్టీకల్చర్ రైతులకు రాయితీ కింద దాదాపు రూ.6 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీఅయ్యాయి. జులైలో కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు డీబీటీ ఇన్ పుట్ రాయితీని 8376 మంది రైతులకు అందించనున్నారు. అలాగే నిన్న జరిగిన కేబినెట్ భేటీలో రైతుల సంతకాలు అవసరం లేకుండా వారికి కౌలు కార్డులు అందించాలనే కీలకమైన నిర్ణయం కేబినెట్ తీసుకుంది. రైతుల భూమి హక్కులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఈ కార్డులు ఇవ్వాలని, దీనిపై యాజమాన్యానికి ఉన్న అపోహలను తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే రబీ సీజన్ కు వీటిని అన్నదాతలకు అందజేస్తారు.

**చిరు వ్యాపారికి రూ.25వేలు**

పంట నష్టపోయిన రైతులకు హెక్టారు కింద పత్తికి రూ.25వేలు, అరటికి రూ.35వేలు, వేరుశనగకు రూ.15వేలు, రెస్టిరేషన్ కు రూ.15వేలు, రాగులు, కొర్రలు, మొక్కజొన్నకు రూ.15వేల చొప్పున ఇవ్వనున్నారు. గతంలో చిరు వ్యాపారులకు రూ.5వేల చొప్పున నష్టపరిహారం ఇచ్చేవారు. ప్రస్తుతం దాన్ని రూ.25వేలకు పెంచారు. వరద సమయంలో తామిచ్చిన మాటకు కట్టుబడి ఈ సాయాన్ని అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో కురిసిన వర్షాలకు, వరదలవల్ల నష్టపోయిన రహదారులకు మరమ్మతులు నిర్వహించేందుకు, రోడ్లపై గుంతలు పూడ్చేందుకు అత్యవసరంగా కూడా ప్రభుత్వం నగదును విడుదల చేసింది.

# ఏపీకి మళ్ళీ తుఫాను.. బంగాళాఖాతం తీవ్ర హెచ్చరిక!




అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో వర్షాలు బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోనూ అక్కడక్కడ వర్షాలు కురుస్తున్న పరిస్థితి ప్రస్తుతం కనిపిస్తుంది.గత 20 రోజుల క్రితం రెండు తెలుగు రాష్ట్రాలలోనూ వర్షాలు దంచి కొట్టాయి.

**షాకింగ్ న్యూస్ చెప్పిన వాతావరణ శాఖ**

భారీ వర్షాలు, కృష్ణా, గోదావరి వరదల ధాటికి ఏపీ తెలంగాణ రాష్ట్రాలలో అనేక ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకొని ప్రజలు వరద బాధితులుగా మారారు. ఇప్పుడు ప్రస్తుతం ఇప్పుడిప్పుడే తెలుగు రాష్ట్రాలు వరద ప్రభావం నుంచి బయటపడడానికి ప్రయత్నం చేస్తున్నాయి. ఈ సమయంలో మళ్లీ వాతావరణ శాఖ షాకింగ్ విషయాన్ని చెప్పింది.

**మళ్ళీ అల్పపీడనం.. తుఫానుకు అవకాశం**

ఉత్తర, మధ్య బంగాళాఖాతం పరిసరాలలో ఈనెల 24వ తేదీన అల్పపీడనం ఏర్పడుతుందని ఇది తీవ్ర రూపం దాల్చి తుఫానుగా మారే అవకాశం ఉందని అంచనా వేసింది. దీని ప్రభావం వల్ల ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**ఈ జిల్లాలలో భారీ వర్షాల హెచ్చరిక**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం బంగాళాఖాతంలో ఆగ్నేయంగా కొనసాగుతున్న వాయుగుండం కారణంగా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్, ఏలూరు, పశ్చిమగోదావరి, కాకినాడ, అల్లూరి సీతారామరాజు, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, కోనసీమ, అనకాపల్లి జిల్లాలలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది.

**మత్స్యకారులు సుముద్రాలలో వేటకు వెళ్లొద్దు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కూడా వర్షాలు పడే అవకాశం ఉందని, ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు పడతాయని ,తీర ప్రాంతం వెంబడి గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నచోట మత్స్యకారులు సుముద్రాలలో వేటకు వెళ్లవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

**ఈ జిల్లాలలో వర్షాలు**


పంట పొలాలలో పని చేసే రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పశ్చిమగోదావరి మరియు కృష్ణాజిల్లాలోని కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. త్వరలో మరో మారు తుఫాను కొనసాగే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వ యంత్రాంగం తో పాటు ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

# జమిలి ఎన్నికలపై పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు- నెక్ట్స్ అదే..!



అమరావతి : దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికల నిర్వహణకు కేంద్ర కేబినెట్ నిన్న పచ్చజెండా ఊపింది. ఈ మేరకు మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ గోవింద్ కమిటీ ఇచ్చిన రిపోర్టుకు ఆమోదం తెలిపింది.దీంతో త్వరలో జమిలి ఎన్నికల దిశగా కేంద్రం మరింత వేగంగా అడుగులు వేయబోతోందని తెలిపోయింది. తమ హయాంలోనే జమిలి ఎన్నికల్ని నిర్వహించి తీరుతామని హెూంమంత్రి అమిత్ షా కూడా తేల్చిచెప్పేశారు. ఈ నేపథ్యంలో రాజమండ్రి బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి జమిలి ప్రతిపాదనపై స్పందించారు.జమిలి ఎన్నికలకు తాము మద్దతు ఇస్తున్నట్లు ఏపీ బీజేపీ ఛీఫ్ పురందేశ్వరి తెలిపారు. జమిలి ఎన్నికలపై పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉందన్నారు. త్వరలో ఇది చేపడతామన్నారు. జమిలిలో భాగంగా పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల తర్వాత వంద రోజులకు స్థానిక ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. అభివృద్ధికి అవరోధం లేకుండా ఉండేందుకే జమిలి ఎన్నికలు అని పురందేశ్వరి పేర్కొన్నారు.దేశంలో ఒకేసారి ఎన్నికలు అయిపోతేనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ ఎంపీ పురందేశ్వరి తెలిపారు. జమిలి ఎన్నికలపై మంచి ఆశతో ఉన్నామన్నారు. దేశ మంచిని దృష్టిలో పెట్టుకుని జమిలి ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ కూడా ఆలోచన చేయాలని ఆమె కోరారు. మరోవైపు యూఎస్ లో లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. విదేశాలకు వెళ్లి కాంగ్రెస్ దేశ గౌరవాన్ని భంగం చేస్తుందని పురందేశ్వరి విమర్శించారు.

# టార్గెట్ మార్చిన హైడ్రా.. కూల్చివేతలు ఎక్కడంటే..!




హైదరాబాద్ : హైదరాబాద్ లోని చెరువులు, ప్రభుత్వ భూములు పరిరక్షణగా ఏర్పాటైన హైడ్రా.. దూసుకెళ్తోంది. ఇప్పటికే చెరువుల్లోని బఫర్, ఎఫ్టీఎల్ లో ఉన్న నిర్మాణాలను కూల్చివేసిన సంగతి తెలిసిందే.కొద్ది రోజులుగా హైడ్రా స్పీడ్ తగ్గించింది. తాజాగా లేక్ వ్యూ పేరుతో ప్రజలను ఆకర్షితులను చేస్తున్నారు. చాలా మంది బిల్డర్లు, చెరువులను అక్రమించి లేదా చెరువుల బఫర్ జోన్, ఎఫ్టీల్ లో అపార్ట్ మెంట్లు నిర్మించి లేక్ వ్యూ అని ప్రచారం చేసుకుంటున్నాయి.ఇప్పుడు హైడ్రా ఇలాంటి ప్రాజెక్టులపై విచారణ చేయనుంది. ఈ ప్రాజెక్టులు బఫర్ లోజన్, ఎఫ్టీఎల్ లో ఉన్నాయా లేదా చెక్ చేయనుంది. హైడ్రా విచారణ చేసే జాబితాలో సాధారణ ప్రాజెక్టులతో పాటు బడా నిర్మాణ సంస్థలకు చెందిన 'లేక్ వ్యూ' ప్రాజెక్టులు ఉన్నట్లు తెలుస్తోంది.హైడ్రా చర్యలతో చెరువులకు దగ్గర ఉన్న నిర్మాణాల్లో కొనుగోలు చేసేందుకు కస్టమర్లు భయపడుతున్నారు. హైడ్రా త్వరగా విచారణ పూర్తి చేస్తే ఏ ప్రాజెక్టు బఫర్ జోన్, ఎఫ్టీఎల్ లో ఉందో తెలుసుకోవచ్చు.దీంతో పాటు హైడ్రా హుస్సేన్ సాగర్ పై ఫోకస్ పెట్టనట్లు తెలుస్తోంది. థ్రిల్ సిటీ, జలవహార్ హుస్సేన్ సాగర్ ఎఫ్టీఎల్ లో నిర్మించారని హైడ్రాకు భారీగా ఫిర్యాదులు వెళ్లాయి. హుస్సేన్ సాగర్ పక్కకు నిర్మించిన జలవిహార్ పై చర్యలు తీసుకోవాలని తాజాగా సీపీఐ నేతలు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. సీపీఐ జాతీయ నేత, మాజీ ఎంపీ అజీజ్ పాషా ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు. స్సేన్ సాగర్ బఫర్ జోన్, ఎఫ్టీఎల్ 12.5 ఎకరాల్లో జలవిహార్ ఉందని వారు పేర్కొన్నారు.హుస్సేన్ సాగర్ ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధి జలవిహార్ నిర్మాణాన్ని వ్యతిరికిస్తూ ఫోరమ్ ఫర్ బెటర్ హైదరాబాద్ కోర్టును ఆశ్రయించినట్లు గుర్తు చేశారు.

# లెబనాన్ పేలుళ్ల తర్వాత ఇజ్రాయెల్ కొత్త దశ యుద్ధ ప్రకటన..

లెబనాన్‌లో హిజ్బుల్లా సభ్యులు ఉపయోగించిన పేజర్లు పేలి కనీసం 12 మంది మరణించిన ఒక రోజు తర్వాత, ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గల్లంట్ యుద్ధం ఇకపై తన తీరు తెన్నులు మార్చుకుంటుందని చెప్పారు."మేము యుద్ధంలో కొత్త దశను తీసుకువస్తున్నాము. మా ధైర్యం, దృఢసంకల్పం, పట్టుదల మరింత అవసరం" అని తెలుస్తోంది అని అన్నారు. ఇజ్రా యెల్ ఆర్మీ చీఫ్ హెర్జి హలేవి మాట్లాడుతూ, తమ వద్ద చాలా "సామర్థ్యాలు" ఉన్నాయని, వాటిని "ఇంకా యాక్టివేట్ చేయలేదని" అన్నారు. "మేము దశలవారీగా ముందస్తుగా ప్లాన్ చేస్తాము. ప్రతి దశలో, హిజ్బుల్లా చెల్లించే ధర ఎక్కువగా ఉండాలి," అని అతను పేర్కొన్నాడు. హిజ్బుల్లా సభ్యులు ఉపయోగించిన పేజర్ల పేలుడులో 2,750 మందికి పైగా గాయపడ్డారు.పేజర్ పేలుళ్ల తర్వాత బుధవారం నాడు హిజ్బుల్లా సభ్యులు ఉపయోగించే వాకీ-టాకీలు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పేలడంతో కనీసం 14 మంది మరణించారు, 450 మందికి పైగా గాయపడ్డారు.మంగళవారం దేశవ్యాప్తంగా అనేక వైర్‌లెస్ కమ్యూనికేషన్ పరికరాలను పేల్చినట్లు లెబనీస్ అంతర్గత భద్రతా దళాలు తెలిపాయి, ముఖ్యంగా బీరుట్ యొక్క దక్షిణ శివారు ప్రాంతాలలో, హిజ్బుల్లా యొక్క బలమైన ప్రాంతం.

హిజ్బుల్లా నాయకత్వం ఇది తమ కమ్యూనికేషన్ల "ఇజ్రాయెల్ ఉల్లంఘన" అని ఆరోపించింది.ఇజ్రాయెల్ గూఢచారి సంస్థ మొసాద్, హిజ్బుల్లా దిగుమతి చేసుకున్న పేజర్లలో పేలుడు పదార్థాలను అమర్చినట్లు నివేదించబడింది. అయితే, ఇరాన్-మద్దతుగల హిజ్బుల్లా మరియు ఇజ్రాయెల్‌ల మధ్య పూర్తి స్థాయి యుద్ధం జరిగే అవకాశాన్ని పెంచే సాహసోపేతమైన దాడిలో పేలిన పేజర్ పరికరాలను తాను తయారు చేయలేదని తైవాన్ పేజర్ తయారీదారు పేర్కొన్నారు.గత ఏడాది అక్టోబర్‌లో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ప్రారంభమైన తర్వాత మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని, ఇజ్రాయెల్ ఉల్లంఘనలను నివారించడానికి దాని స్వంత టెలికమ్యూనికేషన్ సిస్టమ్‌పై ఆధారపడాలని హిజ్బుల్లా తన సభ్యులకు సూచించింది.

# వైసీపీకి షాక్‌ల మీద షాక్‌లు..! రాజీనామాకు సిద్ధమైన మరో కీలక నేత..



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి షాక్‌లమీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి.. నిన్నటికి నిన్నే మాజీ మంత్రి, సీనియర్ నేత బాలినేని శ్రీనివాస్ రెడ్డి.వైసీపీ రాజీనామా చేసిన విషయం విదితమే కాగా.. ఇప్పుడు ఉమ్మడి కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సైతం పార్టీకి గుడ్‌బై చెప్పేందుకు సిద్ధమయ్యారట.. రేపు వైసీపీకి రాజీనామా చేయనున్నారట జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే ఉదయభాను.. ఈ నెల 22వ తేదీన జనసేన పార్టీలో చేరతారని ప్రచారం సాగుతోంది.. ఇప్పటికే ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో టచ్‌లోకి వెళ్లారట ఉదయభాను.. రేపు నియోజక వర్గంలో కార్యకర్తలతో సమావేశం కానున్న ఉదయభాను.. తన నిర్ణయాన్ని కార్యకర్తలతో పంచుకుంటారని తెలుస్తోంది.. అయితే, ఆరు సార్లు పోటీ చేసి మూడు సార్లు గెలిచిన ఉదయభాను.. రెండు సార్లు ప్రభుత్వ విప్‌గా పనిచేశారు..ఏపీలో ఘోర ఓటమి తర్వాత వైసీపీకి రాజీనామా చేసే నేతల సంఖ్య క్రమంగా పెరుగుతూనే ఉంది.. ఇప్పటికే పలువురు ఎంపీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు.. ఇలా చాలా మంది వైసీపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ కోవలో తాజాగాఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీనియర్ నేత సామినేని ఉదయభాను కూడా చేరిపోయారు.. ఇప్పటికే జగ్గయ్యపేట నియోజకవర్గంలో పెద్ద ఎత్తున బ్యానర్లు, ఫ్లెక్సీలు తయారుచేస్తున్నారని తెలుస్తోంది.. కాపు సామాజివర్గానికి చెందిన సామినేని ఉదయభాను 1999, 2004ల్లో జగ్గయ్యపేట నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009, 2014 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2019లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలోకి దిగి విజయం సాధించారు. మొత్తం మీద మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు.

# జమిలి తొలి దెబ్బ బీఆర్‌ఎస్‌కే.. బీజేపీ ఎలా చెక్ పెట్టబోతోందంటే?



హైదరాబాద్ : తెలంగాణలో అధికారంలోకి రావాలని బీజేపీ ఐదేళ్లుగా ప్రయత్నిస్తోంది. అందుకే పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి 2020లో పార్టీ పగ్గాలను బండి సంజయ్‌కు అప్పగించింది.మాటలతో మాయ చేసే కేసీఆర్‌కు చెక్ పెట్టేది బండి సంజయ్ మాత్రమే అని అధిష్టానం భావించి.. అధ్యక్షుడిగా నియమించింది. తనకు అప్పగించిన బాధ్యతను నూటికి నూరు శాతం నెరవేర్చారు బండి సంజయ్. హైదరాబాద్‌లో మాత్రమే కనిపించే బీజేపీని పల్లె పల్లెకూ తీసుకెళ్లారు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో.. పార్టీకి గతంలో ఎన్నడూ లేనంత మైలేజీ తెచ్చారు. పార్టీకి వచ్చిన ఊపుతో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని అంతా భావించారు. కనీసం రెండో స్థానంలో అయినా నిలుస్తుందని అంచనా వేశారు. కానీ, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధిష్టానం అనూహ్యంగా బండి సంజయ్‌ను అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించింది. అప్పటి వరకు ఉత్సాహం ఉరకలెత్తిన పార్టీలో నైరాష్యం నెలకొంది. క్యాడర్ డీలా పడింది. దాని ప్రభావం ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. కేవలం 8 స్థానాలతో మూడో స్థానానికే పరిమితమైంది.

**బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా..**

మూడేళ్లు బండి సంజయ్ కష్టపడి పార్టీని తెలంగాణలో అధికార బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదిగేలా చేశారు. ఒక దశలో బీజేపీ ఎక్కడుంది అన్న కేసీఆర్.. బీజేపీ పేరు ఎత్తకుండా ఉండలేని పరిస్థితి తెచ్చారు. ఇక కేంద్రంలో కేసీఆర్ కూడా గిచ్చి కయ్యం పెట్టుకున్నారు. ప్రధాని పదవిపై ఆశతో, జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలన్న ఆలోచనతో రాష్ట్రంలో పార్టీని గాలికి వదిలేశారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చారు. అప్పటికే ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్న పార్టీ.. పేరు మార్పుతో మరింత డీలా పడింది. అటు బీజేపీ, ఇటు బీఆర్ఎస్ డీలా పడడంతో కాంగ్రెస్ అనూహ్యంగా పుంజుకుంది. పొరుగున ఉన్న కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడంతో అదే ప్రభావం తెలంగాణ ఎన్నికల్లో కనిపించింది. దీంతో జాతీయ పార్టీ అధికారంలోకి వచ్చింది. బీఆర్ఎస్ ప్రతిపక్షానికి పరిమితమైంది.

**బీఆర్ఎస్‌కు ఇక చెక్..**

ఇక అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలు ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరారు. సీనియర్ నాయకులు పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు బీఆర్ఎస్‌కు చెక్ పెట్టేందుకు బీజేపీ కూడా పెద్ద ఎత్తుగడ వేసింది. 2029లో జమిలి ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈమేరకు రామ్‌నాథ్‌కోవింద్ కమిటీ నివేదికకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టే అవకాశం కనిపిస్తోంది.

**పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి..**

జమిలి ఎన్నికల విధానం అమలులోకి వస్తే.. పార్లమెంట్, అసెంబ్లీకి ఒకేసారి ఎన్నికలు జరుగుతాయి. దీంతో ఎన్నికల్లో జాతీయ పార్టీల ప్రభావమే ఎక్కువగా ఉంటుందని బీజేపీ భావిస్తోంది. దీంతో ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్ఎస్ పెద్దగా ప్రభావం చూపదని అంచనా వేస్తోంది. దీంతో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుందని లెక్కలు వేస్తోంది. జమిలి ఎన్నికలతో బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, ఆలా కాకపోయినా రెండో స్థానంలో నిలుస్తుందని అంచనా కమలం నేతలు అంచనా వేస్తున్నారు.

# ఆడవేషంలో గజ దొంగ హల్‌చల్.. కన్నేశాడా ఆనవాళ్లు కూడా దొరకవ్!



రాజేంద్రనగర్ : కరుడు గట్టిన ఓ గజ దొంగ తెలుగు రాష్ట్రాల్లో పోలీసులను ముప్పు తిప్పలు పెట్టసాగాడు. ఇప్పటికే పలు పోలీస్ స్టేషన్లలో 60కిపైగా కేసులు నమోదయ్యాయి.పోలీసులకు దొరక్కుండా.. ఒక్క ఆనవాలు కూడా మిగల్చకుండా చాకచక్యంగా చోరీలు చేయడంలో అతడు సిద్ధహస్తుడు. తాళం వేసిన ఇల్లే ఇతగాడి లక్ష్యం. అయితే చోరీలు చేయడంతో ఈ దొంగ గారి స్టైలే వేరు. మాస్కులు, విగ్గులు ధరించి ఆడ వేషంతో చోరీలు చేస్తూ పోలీసులను ముప్పుతిప్పలు పెట్టాడు. అయితే అనూహ్యంగా పోలీసులకు చిక్కడంతో ఇతగాడి బండారం బయటపడింది. రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాన్ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో సెప్టెంబర్ 4వ తేదీన ఓ ఇంట్లో 60 తులాల బంగారం చోరీకి గురైంది. అదే ఠాణా పరిధిలో తాళం వేసిన మరో ఇంట్లోనూ చోరీ జరిగింది. దీనిపై దృష్టి సారించిన సీసీఎస్, రాజేంద్రనగర్ క్రైమ్ పోలీసులు నిందితుడి కదలికలపై గట్టి నిఘా పెట్టారు. ఈ క్రమంలో భోజగుట్టకు చెందిన గుంజపోగు సుధాకర్ (33)ను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. రాజేంద్రనగర్‌తో పాటు పేట్‌బషీర్‌బాగ్‌లో 2, రాయదుర్గంలో 1.. ఇలా మొత్తం 5 చోరీలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడి నుంచి 600 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ చోరీల్లో సుధాకర్‌తోపాటు అతడికి సహకరించిన బండారి శాంసన్, షాన్‌దేవ్ సాలౌంకె, అమర్‌జీత్‌సింగ్, గుంజపోగు సురేష్‌లను అరెస్టు చేశారు.

**మారు వేషాలు.. నకిలీ పేర్లు**

నిందితుడు గుంజపోగు సుధాకర్ అలియాస్ సాయి అలియాస్ సల్మాన్ అలియాస్ కాకా అలియాస్ డేంజర్ అలియాస్ ఆంటోనీ.. ఇలా ఒక్కోచోట ఒక్కోపేరుతో చలామణి అవుతూ తన గుర్తింపు బయటకు రాకుండా జాగ్రత్త పడేవాడు. ఓ ప్రాంతాన్ని ఎంచుకుని తాళం వేసిన ఇళ్లను గుర్తించేవారు. అనంతరం తన ముఠాతో కలిసి స్కెచ్ వేసేవాడు. సీసీ కెమెరాల కంటపడకుండా బైకులపై తిరుగుతూ రెక్కీ నిర్వహిస్తాడు. ఒక్కోసారి బైక్‌ను ఓ చోట పార్క్ చేసి, కాలినడకన ఆయా ప్రాంతాల్లో రెక్కీ వేసేవాడు. దొంగతనానికి ఓ డేట్ ఫిక్స్ చేసుకుని, విగ్గులు పెట్టుకుని ఆడ వేషంలో స్కెచ్ వేసిన ఇంటికి వచ్చి, పని ముగిశాక చోరీ చేసిన వాహనంపై ఉడాయిస్తాడు.అయితే ఇప్పటికే పలుమార్లు దొంగతనాలు చేసి పట్టుబడిన సుధాకర్‌ను పోలీసులు అరెస్ట్ చేజి జైలుకు తరలించారు. జైలులో బండారి శాంసన్, షాన్‌దేవ్ సాలౌంకె, అమర్‌జీత్‌సింగ్ అనే ముగ్గురు దొంగలతో పరిచయం ఏర్పడింది. జైలు నుంచి బయటకు వచ్చాకి వీరితో ముఠా కట్టి వరుస చోరీలకు పాల్పడుతున్నాడు. వీరు చోరీ చేసిన సొత్తును సుధాకర్ సోదరుడు సురేష్‌కు అందజేస్తారు. సురేష్‌కు భోజగుట్టలో సొంత ఇళ్లు ఉంది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఏస్టర్ డీఎం హెల్త్‌కేర్‌లో కేర్ హాస్పిటల్స్ విలీనం?




హైదరాబాద్: హైదరాబాద్‌కు చెందిన కేర్ హాస్పిటల్స్‌ను స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదైన ఏస్టర్ డీఎం హెల్త్‌కేర్‌లో విలీనం చేసేందుకు (రివర్స్ మెర్జర్) కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు వైద్య సేవల సంస్థల్లో ప్రైవేట్ ఈక్విటీ (పీఈ) సంస్థలైన బ్లాక్‌స్టోన్, టీపీజీ కేపిటల్ ప్రధాన ఇన్వెస్టర్లుగా ఉన్నాయి. కేర్ హాస్పిటల్స్‌ను ఏస్టర్ డీఎం హెల్త్‌కేర్‌లో విలీనం చేసేందుకు కొంతకాలంగా కసరత్తు జరుగుతోంది. ఈ కసరత్తు తుది దశకు చేరుకున్నట్లు సమాచారం. రెండు సంస్థల పరిశీలన, విలువ కట్టడం, విలీనానికి సంబంధించిన ఇతర అంశాలపై కసరత్తు పూర్తికావస్తోందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. అనుకున్నట్లుగా ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే..'కేర్ హాస్పిటల్స్ కలిసిన ఏస్టర్ డీఎం హెల్త్‌కేర్ మనదేశంలోని మూడో అతిపెద్ద వైద్య సేవల సంస్థగా ఆవిర్భవిస్తుంది. కేర్ హాస్పిటల్‌ను పరోక్షంగా స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేసినట్లు, కేర్ హాస్పిటల్స్ ఇన్వెస్టర్లు తమ వాటాలను ఎక్స్ఛేంజీల ద్వారా విక్రయించేందుకు అవకాశం కల్పించినట్లు' అవుతుంది.

**వాటాల్లో మార్పులొస్తాయ్**

ఏస్టర్ డీఎం హెల్త్‌కేర్‌లో ఆ సంస్థ ప్రమోటర్లైన డాక్టర్ ఆజాద్ మూపెన్ కుటుంబానికి 41.88% వాటా ఉంది. కేర్ హాస్పిటల్స్‌ను ఏస్టర్ డీఎంలో విలీనం చేస్తే, డాక్టర్ మూపెన్ వాటా కొంత తగ్గుతుంది. అదే సమయంలో ఈ విలీన సంస్థలో బ్లాక్‌స్టోర్, టీపీజీ గ్లోబల్ వాటా పెరుగుతుంది. విలీనం తర్వాత కూడా డాక్టర్ మూపెన్ కుటుంబంతో పాటు బ్లాక్‌స్టోన్, టీపీజీ కేపిటల్ సంస్థల ప్రతినిధులు ఏస్టర్ డీఎం హెల్త్‌కేర్ డైరెక్టర్ల బోర్డులో కొనసాగుతారని తెలుస్తోంది.

**తొలి రెండు స్థానాల్లో అపోలో, మణిపాల్**

వైద్య పడకల సంఖ్య ప్రకారం చూసినప్పుడు మనదేశంలో అపోలో హాస్పిటల్స్ గ్రూపు దాదాపు 10,000 కు పైగా వైద్య పడకలతో అగ్రస్థానంలో కనిపిస్తోంది. ద్వితీయ స్థానంలోని మణిపాల్ హాస్పిటల్స్‌కు 9,500 పడకలు ఉన్నాయి. ఏస్టర్ డీఎం, కేర్ హాస్పిటల్స్ విలీనంతో ఏర్పడే సంస్థకు 9,000కు పైగా వైద్య పడకలు ఉన్నట్లు అవుతుంది. అందువల్ల ఈ విలీనంతో మూడో అతిపెద్ద వైద్య సేవల సంస్థగా అవతరిస్తుంది. ఏస్టర్ డీఎం హెల్త్‌కేర్ షేరు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో రూ. 420 దరిదాపుల్లో ట్రేడ్ అవుతోంది. దీని ప్రకారం ఏస్టర్ డీఎం హెల్త్‌కేర్‌కు ప్రస్తుతం రూ. 21,000 కోట్ల మార్కెట్ విలువ ఉంది. కేర్ హాస్పిటల్స్‌కు హైదరాబాద్‌తో పాటు దేశంలోని కొన్ని ఇతర ప్రాంతాల్లో, బంగ్లాదేశ్‌లో ఆసుపత్రులు ఉన్నాయి. ఈ వైద్య సేవల సంస్థలో 73% వాటా బ్లాక్‌స్టోన్‌దే. టీపీజీ కేపిటల్‌కు మైనార్టీ వాటా ఉంది. కేరళలోని కేరళ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్ హెల్త్) కూడా కేర్ హాస్పిటల్స్ అజమాయిషీలో ఉంది. ఆంధ్ర ప్రదేశ్‌లో ఏస్టర్‌రమేశ్ హాస్పిటల్స్ ఉన్నాయి.

# ఎమ్మెల్యేలకు సీఎం స్వీట్ వార్నింగ్.. ఇసుక విషయంలో జోక్యం వద్దు..




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత ఇసుక పాలసీపై రకరకాల చర్చలు సాగుతున్నాయి.. విపక్షాలు దానిపై ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తున్నాయి.. అయితే, ఇసుకలో జోక్యం వద్దంటూ కూటమి ఎమ్మెల్యేలకు సూచించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఇసుక విషయంలో జోక్యం చేసుకుంటే చర్యలు తప్పవంటూ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు ఇచ్చారు చంద్రబాబు.. ఇక, వాలంటీర్ల గురించి పదే పదే మాట్లాడే జగన్.. పదవీ కాలం ఏడాది క్రితం పూర్తైనా పట్టించుకోలేదు. వాలంటీర్ల పదవీ కాలం ఏడాది క్రితమే ముగిసిందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల వాలంటీర్లు పేరోల్స్‌లో లేకుండా పోయారు. వాలంటీర్లకు జగన్ ఏం సమాధానం చెబుతారు..? అని నిలదీశారు. తప్పుడు ప్రచారం ఎంత చేసినా.. ప్రజాస్వామ్యంలో మోసం చేయడం కష్టం. 151 సీట్లతో గెలిచి విర్రవీగిన వ్యక్తి.. 11 స్థానాలకే పరిమితమయ్యారు.. అదే ప్రజాస్వామ్య రహస్యం అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూటమి ఎమ్మెల్యేలు ఇసుక విషయంలో జోక్యం చేసుకోవద్దు అని స్పష్టం చేశారు చంద్రబాబు.. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలపై ఇప్పటికే విచారణ జరుగుతోంది. ఆయా నియోజకవర్గాల్లో ఇసుక విషయంలో జోక్యం చేసుకోకుంటే.. రాబోయే రోజుల్లో మన గెలుపునకు అదే దోహదం చేస్తుందన్నారు.. మూడు పార్టీల్లోని ఎమ్మెల్యేలు ఉచిత ఇసుక విధానాన్ని జయప్రదం చేసేలా సహకరించాలని కోరారు.. కొత్త మద్యం పాలసీ తెచ్చాం.. నాణ్యమైన మద్యాన్ని రూ. 99కే ఇస్తున్నాం. గత ప్రభుత్వం చేసిన తప్పులతో పాటు.. మనం చేస్తున్న మంచి పనులను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పోలవరాన్ని పూర్తి చేసి జాతికి, రైతులకు అంకితం చేయాలి. అమరావతికి పూర్వవైభవం తెస్తాం. కేంద్రం అమరావతికి రూ. 15 వేల కోట్లు ఇస్తోంది.. ఇంకా మరింత ఇస్తామని హామీ ఇచ్చారు. అమరావతికి నిధుల కొరత లేదు అని స్పష్టం చేశారు సీఎం నారా చంద్రబాబు నాయుడు..

# వక్ఫ్ బిల్లుకు మద్దతుగా లక్షలాది ఈమెయిల్స్.. నేపథ్యం ఏమిటి?



అమరావతి : భారతదేశంలో వక్ఫ్ వ్యవస్థ యొక్క భావన మరియు దాని సంబంధిత చట్టపరమైన సమస్యలు చాలా సంవత్సరాలుగా వివాదానికి మూలంగా ఉన్నాయి. ఇప్పుడు వక్ఫ్ బిల్లు ద్వారా ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణ చర్యలతో మళ్లీ చర్చనీయాంశంగా మారింది. ఇస్లామిక్ చట్టం ద్వారా రూపొందించబడిన ఈ వక్ఫ్ వ్యవస్థ భారతదేశంలో మతం మరియు సంస్కృతి ఆధారంగా మాత్రమే కాకుండా హక్కులు మరియు పరిపాలనపై కూడా విభేదాలు సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో మోడీ 3.0 ప్రభుత్వం వక్ఫ్ చట్టాల్లో మార్పులు తీసుకొచ్చింది.

**వాక్ఫ్ అంటే ఏమిటి?**

ఇస్లామిక్ చట్టం ప్రకారం, ముస్లింల ఆధ్యాత్మిక మరియు దాతృత్వ బహుమతులు వక్ఫ్‌గా వర్గీకరించబడ్డాయి. వక్ఫ్‌గా నియమించబడిన ఆస్తులు వారి పేరు మీద అల్లాహ్‌కు ఇవ్వబడినవిగా పరిగణించబడతాయి. వీటిని వక్ఫ్‌గా వర్గీకరించిన తర్వాత వాటిని ఉపసంహరించుకోలేరు. ఈ ఆస్తులను నిర్వహించడానికి ముతవ్వాలి అని పిలువబడే నిర్వాహకులు ఎన్నుకోబడతారు. ఈ నేపథ్యంలోనేఆస్తులను వక్ఫ్ పరిధిలోకి తీసుకువస్తున్ననేపథ్యంలో దేశంలోని పెద్ద సంఖ్యలో ప్రైవేట్ ఆస్తులను సరైన డాక్యుమెంటేషన్ లేకుండా తమ ఆస్తులుగా పేర్కొంటున్నారు. చాలా చోట్ల సంబంధిత యజమానులు పట్టించుకోకుండా ఆస్తులను వక్ఫ్ భూమిగా మార్చడంపై ఫిర్యాదులు వస్తున్నాయి. అలాగే, వక్ఫ్ భూములను వాణిజ్యపరంగా ఉపయోగించడం కూడా చట్టవిరుద్ధమని ప్రతిపాదించబడింది. వక్ఫ్ చట్టపరమైన ఆస్తులను కేవలం మతపరమైన, ధార్మిక ప్రయోజనాలకే వినియోగించాలని, వాణిజ్య ప్రయోజనాల కోసం కాకుండా లాభార్జనకు పాల్పడుతున్నారనే విమర్శలు వచ్చాయి.

**బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ సంస్కరణల బిల్లు**


ఈ క్రమంలోనే ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ చట్టానికి పలు సవరణలు తీసుకొచ్చి బిల్లును తీసుకొచ్చింది. వక్ఫ్ బోర్డుల ప్రత్యేక అధికారాలను తగ్గించడం, పరిపాలనలో పారదర్శకత సృష్టించడం, మహిళలు మరియు న్యాయవ్యవస్థ సభ్యులతో సహా ప్రతినిధులను వక్ఫ్ బోర్డులకు చేర్చడం వంటి సవరణలను కేంద్ర ప్రభుత్వం కొత్త వక్ఫ్ బిల్లులో ప్రతిపాదించింది. ఈ కొత్త బిల్లులోని సంస్కరణల అంశాలపై వక్ఫ్, ఇస్లామిక్ పార్టీలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఈ వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో మహిళలు, బోరా, అగాఖాన్ తదితర వర్గాలను చేర్చరాదని ఇస్లామిక్ పార్టీలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఈ-మెయిల్స్ మద్దతుగా పోగుపడుతుండగా, హిందూ సంస్థల సభ్యులు ఈ ఓటు బిల్లును ఆమోదించాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికి లక్షలాది మెయిల్‌లను పంపుతున్నారు. పౌరుల హక్కులను కాపాడేందుకు వక్ఫ్ చట్ట సంస్కరణల బిల్లు అవసరమని ఈ-మెయిల్స్‌లో పేర్కొన్నారు. అందుకే ఈ వాక్ఫు బిల్లుపై మత, రాజకీయ వర్గాల్లోనూ చట్టానికి అతీతంగా వివాదం నడుస్తోంది. కాబట్టి ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టిన ఈ ఎత్తుగడ సఫలమవుతుందా లేదా అనేది రానున్న రోజుల్లోనే తేలిపోనుంది.

# బాల్టిమోర్ వంతెన విధ్వంస ఘటన.. రూ.837 కోట్లు చెల్లించండి



వాషింగ్టన్: అమెరికాలోని బాల్టిమోర్‌లో నౌక ఢీకొనడంతో ఓ వంతెన కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఈ ఘటనపై అమెరికా న్యాయశాఖ దావా వేసింది. 100 మిలియన్ల డాలర్లు (రూ. 837 కోట్లు) చెల్లించాలని సింగపూర్‌కు చెందిన కార్గో షిప్ యాజమాన్యంపై వేసిన దావాలో పేర్కొంది. "బాల్టిమోర్‌లో వంతెనకు వాటిల్లిన నష్టం, నౌకాశ్రయాన్ని తిరిగి తెరవడానికి అయిన ఖర్చులకు పన్ను చెల్లింపుదారుల డబ్బును కాకుండా ఈ ఘటనకు కారణమైన సంస్థల నుంచి పొందేలా యూఎస్ న్యాయశాఖ పని చేస్తోంది. దానిలో భాగంగానే ఈ దావా వేశాం. ఈ ఘటనకు కారకుల్ని జవాబుదారీగా చేసేందుకు కట్టుబడి ఉన్నాం. సదరు సంస్థల నిర్లక్ష్యమే ఈ పరిస్థితికి కారణం" అని యూఎస్ అటార్నీ జనరల్ మెర్రిక్ గార్లాండ్ ఓ ప్రకటనలో తెలిపారు. సింగపూర్‌కు చెందిన గ్రేస్ ఓషన్ ప్రైవేట్, సినర్జీ మెరైన్ ప్రైవేట్ సంస్థలపై ఈ దావా పడింది. ఆ నష్ట పరిహారం మొత్తాన్ని 44 మిలియన్ల డాలర్లకు కుదించాలని ఆ సంస్థలు కోరుతున్నాయి. నౌక ఢీకొనడంతో పటాప్‌స్కో నదిపై ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన మొత్తం కుప్పకూలిన విషయం తెలిసిందే. అమెరికా కాలమానం ప్రకారం.. మార్చి 25న అర్ధరాత్రి దాటాక జరిగిన ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు.

# ఇది పవర్ స్టార్ వాల్యూ.. పవన్ చెప్తే నా జీతం ఇచ్చేస్తా: చంద్రబాబు



అమరావతి : కేబినేట్ మీటింగ్ అనంతరం ఏర్పాటు చేసిన ఎన్ డీ ఏ కూటమి పార్టీల కీలక సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేసారు. అలాగే జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విషయంలో చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. మంగళగిరి సీకే కన్వెన్షన్స్ లో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రులు, మూడు పార్టీల ఎమ్మెల్యేలు హాజరు అయ్యారు. 100 రోజుల పాలన పూర్తవుతున్న నేపధ్యంలో పాలనా తీరు, పార్టీల మధ్య సహకారంపై చర్చించారు. నియోజకవర్గాల్లో ఇసుక విషయంలో మూడు పార్టీల నేతలు ఎవరూ జోక్యం చేసుకోవద్దు అని చంద్రబాబు స్పష్టం చేసారు. రేపటి భవిష్యత్ గెలుపుకు ఇదే చాలా కీలకం అన్నారు ఆయన. ఇందులో మూడు పార్టీల నేతలకు ఎలాంటి మినహాయింపు లేదన్న చంద్రబాబు%ొ% దీనిపై పవన్ కళ్యాణ్, పురంధరేశ్వరి కలిసి ఇప్పటికే మాట్లాడుకున్నామని వ్యాఖ్యానించారు. రేపు 78 అన్నా కేంటీన్లను ప్రారంభిస్తున్నామని ఇంకో 15 రోజుల్లో మొత్తం 203 అన్నా క్యాంటిన్ లను ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధికి వచ్చిన విరాళాలపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేసారు. 350 కోట్ల సీ ఎం రిలీఫ్ ఫండ్ వచ్చిందన్నారు చంద్రబాబు. ఇదొక చరిత్ర అని కొనియాడిన ఆయన పవన్ కళ్యాణ్, పురంధరేశ్వరి ఒప్పుకుంటే ఎమ్మెల్యేలు అందరం ఒక నెల జీతం సీఎం రిలీఫ్ ఫండ్ కు ఇద్దాం అని ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా స్పందించిందని అభినందించారు. ఇక విశాఖ స్టీల్ ప్లాంట్ పై కూడా చంద్రబాబు స్పందించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ను అడ్డుకునే బాధ్యత రాష్ట్రం, కేంద్రం తీసుకుంటుందన్నారు ఆయన. మొన్ననే 500 కోట్లు ఇచ్చారు, త్వరలో మరిన్ని నిధులు స్టీల్ ప్లాంట్ కు ఇవ్వబోతున్నారని ప్రైవేటు కు అప్పజెప్పకుండా ప్రభుత్వంలోనే ఉంచే విధంగా ఆలోచనలు సాగుతున్నాయి అని తెలిపారు. రాష్ట్రంలో అందరికంటే విశాఖ లోనే ఎక్కువ మెజారిటీలు వచ్చాయన్నారు. అక్కడి ప్రజల మనోభావాలకు అనుగుణంగా వెళ్దామని కోరారు. జత్వాని విషయంలో తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు చంద్రబాబు.

# ఆయన ఉన్నప్పుడే గోల్‌మాల్ జరిగింది.. టీటీడీ మాజీ సభ్యుడు సంచలన వ్యాఖ్యలు



అమరావతి : తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వును వినియోగించారన్న సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారాయి. ఈ వివాదంతో అటు వైసీపీ, టీడీపీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ తరుణంలో టీటీడీ బోర్డు మాజీ మెంబర్ రమణ కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న బటర్ ఆయిల్‌తో లడ్డూ ప్రసాదం తయారు చేశారని సంచలన ఆరోపణలు చేశారు రమణ. తిరుమలలో మాజీ ఈవో ధర్మారెడ్డి వచ్చాకే నెయ్యి గోల్‌మాల్ జరిగిందని దుయ్యబట్టారు. టీటీడీ రూల్స్‌ను పక్కనపెట్టి ట్రేడర్స్‌ను తీసుకొచ్చారన్నారు. ఢిల్లీ నుంచి ఆల్ఫా అనే సంస్థను తిరుమలకు తీసుకొచ్చారని.. ఆల్ఫా కంపెనీ విదేశాల నుంచి బటర్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంది. బటర్ ఆయిల్‌లో గేదె, ఆవు, జంతువుల నెయ్యి కలిసి ఉంటుంది. బటర్ ఆయిల్‌తో తిరుమల లడ్డు ప్రసాదం తయారు చేశారు. ఆవు నెయ్యి కాకపోవడంతో లడ్డు నాణ్యత పూర్తిగా తగ్గిపోయింది. మాజీ ఈవో ధర్మారెడ్డి కమీషన్ కోసం కక్కుర్తిపడి, భక్తుల మనోభావాలను దెబ్బతీశారని టీటీడీ బోర్డు మాజీ మెంబర్ రమణ ధ్వజమెత్తారు. మరోవైపు తిరుమల లడ్డూకు నెయ్యి సరఫరా చేసే సరఫరాదారుల్లో ఒకరు కల్తీ నెయ్యిని సరఫరా చేస్తున్నట్టు టీటీడీ ఈ ఏడాది జూలైలో అధికారికంగా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఒక కంపెనీని సైతం బ్లాక్ లిస్టులో పెట్టామని కూడా పేర్కొంది.

# భక్తులకు గుడ్ న్యూస్.. యాదాద్రికి దేశంలోనే రెండో అతిపెద్ద ప్రాజెక్టు



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో యాదాద్రి ఒకటి. ఈ ఆలయం రాష్ట్రంలో మరో తిరుపతిగా పేరు పొందింది. అంతేకాక ఇక్కడ కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకునేందుకు నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు. ఇక పండగలు, ఇతర ప్రత్యేక పర్వదినాల్లో ఈ భక్తుల సంఖ్యగా భారీగా ఉంటుంది. ఇలాంటి సమయంలో యాదాద్రికి వెళ్లే మార్గల్లో ట్రాఫిక్ రద్దీ కూడా ఎక్కువగానే ఉంటుంది. దీంతో యాదగిరి గుట్టకు వెళ్లే భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుంటారు. కానీ, ఇక మీదట భక్తులకు ఆ సమస్య నుంచి ఊరట లభించనుంది. తాజాగా యాదాద్రి భక్తులకు దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఓ గుడ్ న్యూస్ తెలిపారు. త్వరలోనే యాదాద్రిలో దేశంలోనే రెండో అతిపెద్ద స్టీల్ లింక్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆ వివరాల్లోకి వెళ్తే..ఇండియాలోనే రెండో అతిపెద్ద లింక్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిను యాదాద్రిలో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. అయితే ఇది యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంకు సమీపంలో ప్రత్యేకమైన స్టీల్ తో లింక్ ఫ్లై ఓవర్ నిర్మించనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా.. మరో మూడు నెలల్లో ఈ ప్రాజెక్ట్ నిర్మాణం పనులు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. ఈ మేరకు ఈ ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి బుధవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో.. యాదాద్రి టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. పలు విషయాలను తెలిపారు. ఇప్పటి వరకు యాద్రాదిలో కేవలం ఎగ్జిట్ ఫ్లై ఓవర్ పైనే ఆధారపడి ఆలయానికి భక్తులు వచ్చేవారని, మీదట లింక్ బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో భక్తులకు ఉపశమనం కలుగుతందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. అలాగే యాదాద్రి దేవాలయం సమీపంలో 64 మీటర్లతో ఈవంతెనను నిర్మించనున్నారు. యాదాద్రి గర్భగుడి విమాన గోపురానికి స్వర్ణతాపడం పనులపై కూడా కీలక ప్రకటన చేశారు. త్వరలోనే బంగారు తాపడం పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే యాదాద్రికి సమీపంలోని రాయగిరిలో దాదాపు 20 ఎకరాల్లో కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో వేద పాఠశాల నిర్మాణ పనులను మొదలు పెడుతున్నామని మంత్రి వెల్లడించారు. ఇది రూ. 43 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నట్లు ఆమె వివరించారు. మొత్తంగా యాదాద్రి వెళ్లే భక్తులకు త్వరలో ఈ వంతెన సౌకర్యం అందుబాటులోకి రానుంది. మరి.. దేశంలోనే రెండవ అతి పెద్ద లింక్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిను యాదాద్రిలో నిర్మించడం పై మీ అభిప్రాయాలను కామెంట్స్ రూపంలో తెలియజేయండి.

# బోగాపురం రియల్ ఎస్టేట్ అమరావతి కన్నా సూపర్ ఫాస్ట్ !



అమరావతి : భోగాపురం అంతర్జాతీయ విమాశ్రయం శరవేగంగా నిర్మాణం అవుతోంది. ఇప్పటికే నలభై శాతం పనులు పూర్తయ్యాయి. మరో ఏడాదిలో మొదటి విమానం దిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ తర్వాత ఆ ఏరియా అంతా ఎలా మారిపోతుందో చెప్పడం కష్టం. అందుకే ఇప్పుడే చాలా మంది ముందస్తుగా అక్కడ ఓ ఇంటి స్థలం కొనేస్తున్నారు. అవకాశం ఉన్న వారంతా అదే పనిలో ఉండటంతో రియల్ ఎస్టేట్ ఊపందుకుంటోంది. బోగాపురం నుంచి నాలుగు కిలోమీటర్ల రేడియస్ లో విపరీతంగా రియల్ ఎస్టేట్ వెంచర్లు వెలుస్తున్నాయి. పెద్దగా రోడ్డు సౌకర్యం లేకపోయినా ..సరే కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఎందుకంటే ఒక్కసారిగా ఎయిర్ పోర్టు ఆపరేషన్ ప్రారంభమైతే అనేక రకాల పరిశ్రమలు వస్తాయి. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. వ్యాపార అవకాశాలు పెరుగుతాయి. అంతకు మించి లగ్జరీ లైఫ్ కోసం బడా నిర్మాణ సంస్థలు సౌకర్యాలు కల్పించేందుకు పరుగులు పెడతాయి. ఇది జరగడానికి ఎంతో కాలం పట్టక పోవచ్చు. నాలుగైదేళ్ల కాలంలోనే బోగాపురం చుట్టుపక్కల శంషాబాద్ తరహాలో సిటీ ఏర్పడుతుందని గట్టి నమ్మకంతో ఉన్నారు. ప్రస్తుతానికి బోగాపురంలో బడా నిర్మాణ సంస్థలు కూడా పెద్ద ఎత్తున స్థలాలు కొనుగోలు చేశాయి. గ్రామాల్లో చిన్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు చిన్న చిన్న వెంటర్లు వేస్తున్నారు. 150 నుంచి 300 గజాల వరకు ఉన్న స్థలాలను కొనుగోలు చేసేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తున్నారు. గజం ధర ఐదు నుంచి ముప్పై వేల వరకూ దూరాన్ని బట్టి నిర్ణయిస్తున్నాయి. అయితే ఎక్కువగా గ్రామ పంచాయతీ అనుమతులు ఉండటమో.. అసలు అనుమతులు లేకపోవడమో జరుగుతున్నాయి. ఇలాంటి వాటి పట్ల కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలి. ఇప్పుడు అనుమతులు ఇవ్వడం లేదని.. ముందు ముందు అనుమతుల బాధ్యత తామే తీసుకుంటామని కొంత మంది భరోసా ఇస్తూంటారు.

## Animal Fat Was Used In Tirupati Laddoos, Says Chandrababu Naidu; YSR Congress Refutes



Making a startling claim, Andhra Pradesh Chief Minister Chandrababu Naidu has said animal fat was used to make Tirupati laddoos under the previous government run by the YSR Congress.The YS Jagan Mohan Reddy-led party has rubbished the allegation and termed it malicious.Addressing an NDA legislative party meeting on Wednesday, Mr Naidu, whose Telugu Desam Party came to power in Andhra Pradesh in June in an alliance with the Jana Sena and the BJP, said animal fat was used to make the sought-after laddoos given as 'prasad' by the Sri Venkateswara Temple in Tirupati under the Jagan Reddy government. The temple is managed by the Tirumala Tirupati Devasthanams (TTD)."In the past 5 years, YSR Congress party leaders have tarnished the sanctity of Tirumala. They compromised on the quality of 'Annadanam' (free meals) and even contaminated the sacred Tirumala Laddu by using animal fat instead of ghee. This revelation has caused concern. However, we are now using pure ghee. We are striving to protect the sanctity of the TTD," Mr Naidu said in Telugu.Senior YSR Congress leader and Rajya Sabha MP YV Subba Reddy accused Mr Naidu of damaging the sanctity of the Tirumala shrine. "Chandrababu Naidu has severely damaged the sanctity of Tirumala and the faith of crores of Hindus. His comments about the Tirumala prasad are extremely malicious. No person would speak such words or make such accusations," Mr Reddy wrote in Telugu on X."It has been proven again that Chandrababu Naidu will stoop to any level for political gain. To strengthen the faith of the devotees, I, along with my family, am ready to take an oath before the almighty regarding the Tirumala 'prasad'. Is Chandrababu Naidu willing to do the same with his family," he asked.

## Karnataka judge refers to Muslim dominated area in Bengaluru as Pakistan, faces criticism

During a recent hearing in the Karnataka High Court, Justice Vedavyasachar Srishananda referred to a Muslim populated area in Bengaluru as Pakistan.The judge made the reference while speaking about Gori Palya, a sublocality in west Bengaluru."Go to Mysore road flyover, every auto rickshaw has 10 people. It is not applicable because the Mysore flyover head left to the market from Gori Palya is in Pakistan, not in India. This is the reality. No matter how strict a police officer you put there, they will be beaten up there," Justice Vedavyasachar Srishananda sai. A video clip of the judge making the remark has now gone viral on social media.The video has triggered severe outrage, with several users criticising and questioning how a person in a Constitutional position can make such a remark. "Absolutely unacceptable talk by judge whose job respectable speech. Why this unfit duty bearer continuing to sit in #KarnatakaHighCourt? He is a #SarkariNaukar, who gets powers conferred by our Constitution. Suspend the govt worker," said Brinda Adige, a Bengaluru-based activist."A judge of an Indian Constitutional Court referring to fellow citizens of a different faith as Pakistani! Astonishing," wrote advocate Sanjoy Ghose.

# CBI Summons Left Youth Leader Minakshi Mukherjee in the RG Kar Hospital Case

The Central Bureau of Investigation (CBI) has summoned Minakshi Mukherjee, a prominent leader of the Democratic Youth Federation of India (DYFI) and the Left youth wing, in connection with the RG Kar Hospital case.The case pertains to the alleged rape and murder of a doctor at the hospital on August 9, sparking widespread protests and controversy. Mukherjee is expected to appear at the CBI office at the CGO Complex on Thursday at 11 AM, according to party sources.The CBI's summons follows an earlier investigation by Kolkata Police, who had questioned Mukherjee regarding her alleged involvement in protests and actions that followed the incident. A video circulating on social media showed members of the Left youth wing, DYFI, including Mukherjee, allegedly breaking a barricade during demonstrations outside the hospital on August 14. The video also displayed the party's flag at the site of the disturbance.The case took a political turn when Mukherjee visited the hospital shortly after the incident to meet the victim's family. It was reported that she played a key role in organizing protests demanding justice for the doctor, with images showing her blocking a police vehicle going viral on social media. On August 11, she led a sit-in protest outside the hospital, which was followed by violent clashes on August 14.Speaking on the matter, CPM state secretary Mohammad Salim confirmed that Minakshi would comply with the CBI's summons and visit the office. Salim stated that Mukherjee received a call from a CBI official a few days ago, after which the party verified the official's identity before deciding to cooperate.Minakshi Mukherjee is expected to arrive in Kolkata from Raiganj on Thursday morning. Sources close to Mukherjee mentioned that she would head straight to the CBI office from Sealdah station.

**News Highlights:** Incident: On August 9, a doctor at RG Kar Hospital was allegedly raped and murdered, leading to protests.CBI Summons: Minakshi Mukherjee, a prominent DYFI leader,



has been summoned in connection with the incident.Previous Investigations: Mukherjee was earlier questioned by Kolkata Police for her alleged involvement in the protests and demonstrations at RG Kar Hospital.Protests: A viral video showed DYFI flags and members breaking barricades outside the hospital during protests.Political Angle: Mukherjee had visited the hospital to meet the victim's family and was involved in organizing protests seeking justice for the doctor.

# Centre Probes 26-Year-Old EY Employee's Death As Mother Blames 'Overwork'

Amid massive outrage over the death of a 26-year-old chartered accountant with Ernst and Young India, allegedly due to work stress, the Union Labour Ministry has said it has taken up a complaint and will be investigating the circumstances that led to the death of Anna Sebastian Perayil."Deeply saddened by the tragic loss of Anna Sebastian Perayil. A thorough investigation into the allegations of an unsafe and exploitative work environment is underway. We are committed to ensuring justice & @LabourMinistry has officially taken up the complaint. @mansukhmandviya," Minister of State for Labour Shobha Karandlaje said in a post on X.She was responding to a post by BJP leader Rajeev Chandrasekhar, who described Anna's death as "very sad but also disturbing at many levels" and sought a probe into her family's allegations of an exploitative work environment at Ernst and Young India.

**A Heartbroken Mother's Letter**

In a letter to Ernst & Young India chairman Rajiv Memani, Anna's mother Anita Augustine said her daughter died just four months after joining the company and called on its leadership to change a work culture that "seems to glorify overwork while neglecting the very human being behind the role"."I am writing this letter as a grieving mother who has lost her precious child, Anna Sebastian Perayil. My heart is heavy, and my soul is shattered as I pen these words, but I believe it is necessary to share our story in the hope that no other family will have to endure the pain we are going through," the mother wrote in the letter.She wrote that Anna was an excellent student who topped through school and college and cleared the tough chartered accountancy exam with distinction. "EY was her first job, and she was thrilled to be part of such a prestigious company. But four months later, on July 20th, 2024, my world collapsed when I received the devastating news that Anna had passed away. She was just 26 years old."The heartbroken mother narrated the



events weeks before she got the crushing news."On Saturday, July 6th, my husband and I reached Pune to attend Anna's CA Convocation. Since she had been complaining of chest constriction upon reaching her PG late at night (around 1 am) for the past week, we took her to the hospital in Pune. Her ECG was normal, and the cardiologist came to allay our fears, telling us she wasn't getting enough sleep and was eating very late. He prescribed antacids, which reassured us that it wasn't anything serious Though we had come all the way from Kochi, she insisted on going to work after seeing the doctor, saying there was a lot of work to be done and she wouldn't get leave. That night, she returned to her PG late again On Sunday, July 7th, the day of her convocation, she joined us in the morning, but she was working from home even that day until the afternoon, and we reached the convocation venue late," she wrote."It was my daughter's great dream to take her parents to her convocation with her own hard-earned money. She booked our flight tickets and took us. It breaks my heart to tell you that even during those two days, which were the last we would spend with our child, she couldn't enjoy them because of the work pressure." Anita Augustine wrote that Anna worked late into the night, even on weekends, "with no opportunity to catch her breath". "Her assistant manager once called her at night with a task that needed to be completed by the next morning, leaving her with barely any time to rest or recover. When she voiced her concerns, she was met with the dismissive response, "You can work at night, that's what we all do.""Anna would return to her room utterly exhausted, sometimes collapsing on the bed without even changing her clothes, only to be bombarded with messages asking for more reports. She was putting in her best efforts, working very hard to meet the deadlines. She was a fighter to the core, not someone to give up easily. We told her to quit, but she wanted to learn and gain new exposure. However, the overwhelming pressure proved too much even for her," the mother wrote.The family said they were deeply hurt because no one from the organisation attended Anna's funeral. "No one from EY attended Anna's funeral. This absence at such a critical moment, for an employee who gave her all to your organization until her last breath, is deeply hurtful. Anna deserved better, and so do all the employees who continue to work under these conditions," her mother wrote, hoping that her daughter's experience "leads to real change".Ernst & Young India has issued a statement and said it was deeply saddened by Anna's death and was taking the family's correspondence with the "utmost seriousness and humility"."We are deeply saddened by Anna Sebastian's tragic and untimely passing in July 2024, and our deepest condolences go to the bereaved family. Anna was a part of the Audit team at S R Batliboi, a member firm of EY Global, in Pune for a brief period of four months, joining the firm on 18 March 2024. That her promising career was cut short in this tragic manner is an irreparable loss for all of us. While no measure can compensate for the loss experienced by the family, we have provided all the assistance as we always do in such times of distress and will continue to do so," the statement said."We are taking the family's correspondence with the utmost seriousness and humility. We place the highest importance on the well-being of all employees and will continue to find ways to improve and provide a healthy workplace for our 1,00,000 people across EY member firms in India," the company added.


రాయల్ సినిమా

Dolby ATMOS

# తేజ.. తనయుడి ఎంట్రీ కోసం పవర్ఫుల్ టైటిల్

టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు తేజ ఒకప్పుడు'బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు చేసేవారు. ఇక "నేనే రాజు నేనే మంత్రి"తో సూపర్ హిట్ సాధించిన తర్వాత మరొక పెద్ద హిట్ అందుకోలేకపోయారు. దీంతో ఆయన కొంత గ్యాప్ తీసుకుని, నెక్స్ట్ ప్రాజెక్ట్ల కోసం సిద్ధమవుతున్నారు. అహింసా అనంతరం తేజ మళ్ళీ సురేష్ ప్రొడక్షన్స్ లోనే మరొక సినిమా చేయనున్నట్లు టాక్ వచ్చింది.రానా దగ్గుబాటితో ఒక క్రేజీ ప్రాజెక్టు సెట్ చేసుకున్నట్లు కథనాలు వచ్చాయి. అలాగే గోపిచంద్ తో కూడా ఒక సినిమా అనుకున్నారు. కానీ ఎందుకో ఆ ప్రాజెక్టుపై ఎనౌన్స్ మెంట్ అనంతరం ఎలాంటి క్లారిటీ రాలేదు. ఇక ప్రస్తుతం తేజ కొత్త కథలపై దృష్టి సారించారని, ఆయన కొందరు రచయితలతో కథలు వింటున్నారని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. తాజాగా తేజ ఒక ఫాంటసీ జోనర్ కథపై ఆసక్తి చూపుతున్నారట.ఈ కథ తన కుమారుడి ఎంట్రీకి చాలా అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారట. తేజ తన కుమారుడిని హీరోగా పరిచయం చేయడానికి ఇదే సరైన సినిమా అవుతుందనే నమ్మకంతో ఉన్నారు. ఈ ప్రాజెక్ట్కు 'హనుమంతు' అనే టైటిల్ని కూడా ఫిక్స్ చేసినట్లు సమాచారం. ఈ ఫాంటసీ కథలో లవ్ ఎలిమెంట్స్ కూడా ఉంటాయని, తేజ ఈ సినిమాను లవ్ జోనర్లో రూపొందించాలని అనుకుంటున్నారట.గతంలో ఆయన ప్రేమకథలను తన ప్రత్యేక శైలిలో తెరకెక్కించి విజయాలు అందుకున్నారు. ఇప్పుడు తన కుమారుడి ఎంట్రీ కోసం కూడా అదే సక్సెస్ ఫార్ములాను ఉపయోగించాలని చూస్తున్నారు.

# శ్రీలీలపై ఫుల్ ఫోకస్.. అందుకేనా?



యంగ్ బ్యూటీ శ్రీలీల.. ఇండస్ట్రీలోకి వచ్చిన తక్కువ టైమ్ లోనే ఎక్కువ పాపులారిటీ, క్రేజ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. స్టార్ హీరోయిన్లకు ఏ మాత్రం తీసిపోదు అన్నట్లుగా ఫేమ్ ను దక్కించుకుంది అమ్మడు. అచ్చ తెలుగు అమ్మాయి అయినప్పటికీ కన్నడ మూవీ ద్వారా సినీ ఇండస్ట్రీకి పరిచయమైంది. శ్రీలీల డెబ్యూ మూవీ కిస్ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయింది. ఆ తర్వాత రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన పెళ్లి సందD మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.ఆ సినిమా యావరేజ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ శ్రీలీల తన అందం, అభినయంతో మంచి పేరు సంపాదించుకుంది. ఆ తర్వాత రవితేజ ధమాకా మూవీలో యాక్ట్ చేసి ఒక్కసారి లైమ్ లైట్ లోకి వచ్చేసింది. సెన్సేషనల్ హీరోయిన్ గా మారి.. టాలీవుడ్ లో ఓ రేంజ్ లో అవకాశాలు అందుకుంది. ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా తొమ్మిది ఆఫర్లు కొట్టేసింది. కానీ ఆమె నటించిన సినిమాల్లో నందమూరి బాలకృష్ణ భగవంత్ కేసరి మూవీ తప్ప మిగతా చిత్రాలు అన్నీ అంతగా మెప్పించలేకపోయాయి.దీంతో కాస్త స్లో అయిన శ్రీలీల.. ఇప్పుడు మళ్లీ ఫామ్ లోకి వచ్చేసి నాన్ స్టాప్ గా షూటింగ్స్ లో పాల్గొంటోంది. బాలీవుడ్, కోలీవుడ్ లో తన సత్తాను ప్రూవ్ చేసుకోవాలని చూస్తోంది. పాన్ ఇండియా లెవెల్ లో పేరు సంపాదించుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. త్వరలోనే బీ టౌన్ లోకి అడుగుపెట్టనుంది. అయితే కొద్ది రోజులుగా నేషనల్ వైడ్ గా మీడియా దృష్టంతా శ్రీలీలపై పడ్డట్టు కనిపిస్తుంది. అందుకు కారణం తెలియకపోయినా.. ఫోకస్ పడిన విషయం మాత్రం నిజమనే చెప్పాలి.బాలీవుడ్ లోకి అమ్మడు ఎంట్రీ ఇవ్వనున్న నేపథ్యంలో ఇలా జరుగుతుందేమోనని కొందరు అంటున్నారు. బీ టౌన్ స్టార్, దేవర విలన్ సైఫ్ అలీ ఖాన్ వారసుడు ఇబ్రహీం అలీ ఖాన్ డెబ్యూ మూవీతో శ్రీలీల.. నార్త్ లోకి ఎంట్రీ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇబ్రహీం హీరోగా చేస్తున్న దిలేర్ మూవీ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతోంది. ఆ సినిమాలో హీరోయిన్ గా సౌత్ బ్యూటీ శ్రీలీలను ఫిక్స్ చేసినట్లు ఇప్పటికే వార్తలు వస్తున్నాయి. త్వరలోనే అఫీషియల్ అనౌన్స్మెంట్ రానుందని తెలుస్తోంది.అదే సమయంలో మరో బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్ సరసన హీరోయిన్ గా శ్రీలీల నటించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. బల్వీందర్ సింగ్ జంజువా దర్శకత్వంలో యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న చిత్రం మిట్టిలో శ్రీలీలను హీరోయిన్ గా ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. అక్టోబర్ నెలలో ఆ మూవీ పట్టాలెక్కనుందని బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. మరి సౌత్ లో మంచి క్రేజ్ సంపాదించుకున్న అమ్మడు.. నార్త్ లో ఎలా మెప్పిస్తుందో వేచి చూడాలి.

# మాస్ డైరెక్టర్‌తో శర్వా నెవ్వర్ బిఫోర్ కథ




తెలుగు సినిమా ఇండస్ట్రీలో వైవిధ్యభరితమైన పాత్రలతో తనకంటూ ఊర ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్న నటుడు శర్వానంద్. ఇక ఈ చార్మింగ్ స్టార్, ఇప్పుడు తన కొత్త సినిమాతో రెగ్యులర్ కు భిన్నంగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. మొన్నటివరకు క్లాస్ క్యారెక్టర్స్ లలో ఎక్కువగా కనిపించిన శర్వా ఇప్పుడు కంప్లీట్ డిఫరెంట్ మాస్ క్యారెక్టర్ తో రాబోతున్నాడు.శర్వా 38 వ ప్రాజెక్టుగా తెరపైకి రానున్న ఈ సినిమా మాస్ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతోంది. ఇప్పటివరకు సంపత్ నంది తన ప్రత్యేకమైన స్టైల్ తో మాస్ ఎంటర్టైనర్స్ సినిమాలు చేశాడు. రామ్ చరణ్ రచ్చ, రవితేజ తో బెంగాల్ టైగర్, గోపిచంద్ తో గౌతమ్ నంద, సీటీమార్ లాంటి సినిమాలు చేశాడు. ఈ సినిమాలు కమర్షియల్ గా క్లిక్కయ్యాయి.మాస్ డైరెక్టర్ గా సంపత్ ఇప్పటివరకు చేసిన సినిమాలకు భిన్నంగా శర్వా 38వ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు అర్థమవుతుంది. లక్ష్మీ రాధామోహన్ సమర్పణలో, శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్పై కె.కె. రాధామోహన్ ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.సినిమాకు సంబంధించిన ఒక కాన్సెప్ట్ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు.ఉత్తర తెలంగాణా, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని 1960 దశక కాలంలో జరిగే కథ ఇది. ఈ కాలం తెలుగు సినిమాల్లో అలాంటి బ్యాక్ డ్రాప్ ను తక్కువగా చూపబడిన నేపథ్యంలో ఈ చిత్రం సరికొత్త అనుభవాన్ని అందిస్తుందని భావిస్తున్నారు. భయంతో నడిచే ప్రపంచంలో రక్తం అనేక సమస్యలకు పరిష్కారంగా నిలిచే కథ.. అని మేకర్స్ తెలిపారు.ఈ కథను పాన్ ఇండియా స్థాయిలో నిర్మించడమే కాకుండా, శర్వా కూడా 1960ల కాలం పాత్రలో కనిపించడానికి ఒక సరికొత్త లుక్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. సంపత్ నంది మరియు శర్వా కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమా మొదటిసారి ఇద్దరికీ కూడా పాన్ ఇండియా చిత్రంగా నిలవనుంది. దర్శకుడు చాలా కాలంగా ఈ కథపై వర్క్ చేశాడు, శర్వాను ఇప్పటివరకు చూడని కోణంలో ప్రజెంట్ చేయనున్నారు.సాంకేతికంగా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో ఉండబోతుందట. సౌందర్ రాజన్ ఎస్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించనుండగా, భీమ్స్ సెసిరోలియో సంగీతం అందిస్తున్నారు. కిరణ్ కుమార్ మన్నే ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇతర ప్రధాన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# ప్రభాస్‌తో ఒక్క ఛాన్స్ పాజిబులేనా?



అనుష్కశెట్టి.. తమన్నా భాటియా.. త్రిష.. కాజల్.. అన్ను.. శ్రద్ధా కపూర్.. దిశా పటానీ.. ఇలా చాలామంది అగ్రకథానాయికలు టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ సరసన నటించారు. కానీ ఈ లిస్ట్ లో ప్రతిభావంతురాలైన సమంత పేరు ఎందుకు లేదు? ఆ ఇద్దరి కెరీర్ సుదీర్ఘ రన్ తో విజయవంతంగా కొనసాగినా ఎందువల్ల కలిసి పని చేయలేదు?ఇలాంటి ఎన్నో సందేహాలు అభిమానులకు ఉన్నాయి. కానీ ఆ ఇద్దరికీ నడుమ అలా సెట్ కాలేదు అంతే! అయితే హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ప్రభాస్ చిత్రంలో సమంత నటిస్తే బావుంటుందని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. సోషల్ మీడియాల్లో దీనికి డిమాండ్లు ఊపందుకున్నాయి. కానీ సమంతకు ఇంకా అలాంటి ఛాన్స్ దొరకడం సులువు కాదని తేలిపోయింది.దీనికి కారణం ఇప్పటికే ప్రభాస్ సరసన ఇద్దరు కథానాయికలు ఎంపికయ్యారని తెలిసింది. ఇంతకుముందే ఒక హీరోయిన్ గా ఇమాన్విని ఎంపిక చేసారు. తాజా సమాచారం మేరకు.. రెండో హీరోయిన్ ని ఓకే చేసేశారు.. కానీ సమంతను నటింపజేయాలని అభిమానులు కోరుతున్నారు. ఇప్పటికి సామ్ కి నో ఛాన్స్! అని సరిపెట్టుకోవాల్సి ఉంది. ప్రభాస్ నటించిన సలార్ గ్రాండ్ సక్సెస్ తర్వాత మారుతితో రాజా సాబ్ చిత్రీకరణకు వెళ్లింది. తదుపరి సలార్ 2లోను ప్రభాస్ నటించాల్సి ఉంది. మరోవైపు సమంత సొంత బ్యానర్ సినిమా గోల్డ్ లో నటిస్తోంది. సిటాడెల్ హనీ బన్నీ స్ట్రీమింగుకి రావాల్సి ఉంది. ఇతర సినిమాల వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

# అన్న మహేష్ లాగే తమ్ముడు తారక్!



సూపర్ స్టార్ మహేష్ ని బాలీవుడ్ లో ఎప్పుడు సినిమా చేస్తారని తరుచూ అడిగేవారు. కానీ తనకెప్పుడు బాలీవుడ్ కి వెళ్లి సినిమా చేసే ఆలోచన లేదని ఎంతో ఓపెన్ గానే చెప్పాడు. తెలుగు సినిమాలే చేస్తానన ని..నా మాతృ భాష తెలుగును వదిలేసి వెళ్లడం దేనికి అన్నట్లు? ఎన్నోసార్లు బధులిచ్చారు. చివరికి పాన్ ఇండియాలో తెలుగు సినిమా సత్తా చాటే సరికి అక్కడ హీరోలే ఇక్కడికొచ్చి సినిమాలు చేసే పరిస్థితి తలెత్తింది.మహేష్ ఇప్పుడు పాన్ ఇండియాలో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా విజయం తర్వాత అతడి రేంజ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది. పాన్ ఇండియా సినిమా చేయకముందే బాలీవుడ్ హీరోయిన్లు అంతా మహేష్ కి వీరాభిమానులుగా మారారు. ఇక సినిమా చేసి హిట్ కొడితే ఎలా ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. అయితే మహష్ తమిళ్ లో మాత్రం తెలుగుతో పాటు ఏకకాలంలో ఒకటి రెండు సినిమాలు చేసారు.ఆ సినిమాలు అక్కడ పెద్దగా సరైన ఫలితాలు సాధించలేదు గానీ..ఒకప్పుడు తెలుగు సినిమా తమిళనా దులో ఉండేది? అన్న కోణంలో మహేష్ ఆ రకంగా తమిళ్ పై ఆసక్తి చూపించారు. తాజాగా తారక్ కూడా అన్న మహేష్ దారిలోనే కనిపిస్తున్నాడు. ఇటీవలే దేవర ప్రమోషన్ లో భాగంగ వెట్రీ మారన్ ఒకే అంటే తమిళ్ సినిమా చేయడానికి నేను సిద్దం అన్నాడు. ఆ రకంగా పరభాషకు...ఒకప్పుడు కలిసిన పరిశ్రమకు తారక్ సైతం ఎంతో రెస్పెక్ట్ ఇచ్చాడు. వాస్తవానికి ఆర్ ఆర్ ఆర్ తర్వాత తారక్ తో చాలా మంది బాలీవుడ్ దర్శకులు అక్కడ సినిమాలు చేయాలనుకున్నారు. కరణ్ జోహార్ లాంటి నిర్మాతలు లాగే ప్రయత్నం చేసారు. కానీ తారక్ మాత్రం ఆ ఛాన్స్ తీసుకోలేదు.దక్షిణాది పరిశ్రమతో తారక్ ది ఎంతో ప్రత్యేకమైన అనుబంధం. తారక్ కూడా కన్నడిగి. ఆయన బంధువులు, స్నేహితులు ఎంతో మంది ఉన్నారు. కన్నడ ఎంతో చక్కగా మాట్లాడుతారు. తారక్ తెలుగు సినిమాలకు అక్కడ మంచి డిమాండ్ ఉంది. తమిళ్ సైతం ఎంతో బాగా మాట్లాడుతాడు అన్నది తెలిసిందే.

రాయల్ స్పోర్ట్స్

# కమిందు మెండిస్ సూపర్ సెంచరీ.. ఐదు రికార్డులు సొంతం!

శ్రీలంక క్రికెటర్ కమిందు మెండిస్ అరుదైన ఘనతను సాధించాడు. న్యూజిలాండ్‌తో తొలి టెస్టులో సెంచరీ సాధించిన కమిందు తన పేరిట ఐదు రికార్డులను నమోదు చేశాడు.ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన కమిందు 173 బంతుల్లో 114 పరుగులు చేశాడు. లంక 29 ఓవర్లలో 89/3 స్కోరుతో ఉన్నప్పుడు క్రీజ్‌లోకి వచ్చిన కమిందు కీలక ఇన్నింగ్స్ ఆడాడు. జట్టు స్కోరు 300ం (86 ఓవర్లు) వరకు క్రీజ్‌లో ఉండి శతకం నమోదు చేశాడు. ఈ క్రమంలో అతడు సాధించిన ఐదు రికార్డులు ఏంటో చూద్దాం.

ఆసియా క్రికెటర్లలో టాప్..

మెండిస్ ఇప్పటివరకు కేవలం ఏడు టెస్టులు మాత్రమే ఆడాడు. ఇందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. ఈ పాతికేళ్ల కుర్రాడు మొత్తం 11 ఇన్నింగ్స్‌ల్లో 809 పరుగులు సాధించాడు. అతడి బ్యాటింగ్ యావరేజ్ 80.90. కనీసం పది ఇన్నింగ్స్‌లు ఆడిన ఆసియా బ్యాటర్లలో అత్యధిక సగటు కలిగిన ఆటగాడిగా కొనసాగుతున్నాడు. భారత యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ (68.53)తో ఉన్నాడు.

తొలి శ్రీలంక క్రికెటర్...

ఏడు టెస్టుల్లో ప్రతి మ్యాచ్‌లోనూ కనీసం హాఫ్ సెంచరీ సాధించాడు. ఇలా చేసిన తొలి శ్రీలంక క్రికెటర్ అతడే కావడం విశేషం. ఇప్పుడు న్యూజిలాండ్‌పై శతకం చేసిన కమిందు రెండో ఇన్నింగ్స్‌లోనూ హాఫ్ సెంచరీ సాధిస్తే మరో రికార్డును సొంతం చేసుకొనే అవకాశం ఉంది. ఇప్పటికే పాక్ బ్యాటర్ నమోదు చేసిన రికార్డును సమం చేసిన కమిందు.. మరో హాఫ్ సెంచరీతో తొలి బ్యాటర్ అవుతాడు.

డాన్ బ్రాడ్‌మన్‌తో సమంగా..

శ్రీలంక బ్యాటర్ మెండిస్ 11 ఇన్నింగ్స్‌లో నాలుగు సెంచరీలు సాధించాడు. ఇందులో బంగ్లాపై రెండు, ఇంగ్లండ్‌పై ఒకటి, న్యూజిలాండ్‌పై ఒకటి నమోదు చేశాడు. ఈక్రమంలో వేగంగా నాలుగు శతకాలు చేసిన తొలి శ్రీలంక బ్యాటర్‌గా నిలిచాడు. క్రికెట్ దిగ్గజం డాన్ బ్రాడ్‌మన్ కూడా తన మొదటి నాలుగు సెంచరీల కోసం 11 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. ఇప్పుడు బ్రాడ్‌మన్ సరసన మెండిస్ చేరాడు.

డబ్ల్యూటీసీ సైకిల్‌లో..

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సీజన్‌లో కనీసం 10 ఇన్నింగ్స్ కంటే ఎక్కువగా ఆడిన బ్యాటర్ల జాబితాలో మెండిస్‌దే అత్యుత్తమ సగటు. ప్రస్తుతం మెండిస్ సగటు 80.90. రెండో సీజన్‌లో కేన్ విలియమ్సన్ 75.2 సగటుతో పరుగులు రాబట్టాడు. ఇప్పుడు మెండిస్ మూడో సీజన్‌లో కేన్‌ను మించేశాడు.

దిముత్‌ను సమం చేసిన మెండిస్

ఒకే డబ్ల్యూటీసీ సీజన్‌లో శ్రీలంక బ్యాటర్ దిముత్ కరుణరత్నె ఇప్పటివరకు ఎక్కువ సెంచరీలు చేసిన బ్యాటర్‌గా ఉండేవాడు. ఇప్పుడు అతడితో సమంగా మెండిస్ నిలిచాడు. దిముత్ 2019-21లో నాలుగు సెంచరీలు సాధించాడు. మెండిస్ 2023-25 సీజన్‌లో ఇప్పటికే నాలుగు శతకాలు బాదేశాడు. మరో సెంచరీ సాధిస్తే ఈ రికార్డు కూడా తన పేరిటే సోలోగా నమోదుకావడం ఖాయం.

# 2007 పొట్టి కప్.. రెచ్చగొట్టారు.. చితక్కొట్టాడు



2007 సెప్టెంబర్ 19... ఒకరి అహంకారం మరొకరిపై పెనుప్రభావం చూపిందనడానికి అదో ప్రత్యక్ష ఉదాహరణ. అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న మ్యాచ్..మెరుపులు, ఉరుములతో కూడిన తుపానులా మారిపోయింది. ప్రత్యర్థి బౌలింగ్‌ను కకావికలం చేస్తూ టీమ్‌ఇండియా స్టార్ ఓ రికార్డును తన పేరిట నమోదు చేసుకున్న రోజది. ఇంతకీ అసలేం జరిగిందంటే?భారత క్రికెట్ చరిత్రలో అరుదైన ఘనత నమోదైన రోజు. తొలిసారి 2007లో జరిగిన టీ20 ప్రపంచకప్‌ను భారత్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ పొట్టి కప్‌లో స్టార్ క్రికెటర్ యువరాజ్ సింగ్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో టీమ్ ఇండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ క్రమంలో యువీ ఓ అరుదైన ఘనతను సాధించాడు. టీ 20ల్లో ఒకే ఓవర్‌లో ఆరు సిక్స్‌లు కొట్టిన తొలి బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ సాధించిన ఆటగాడిగానూ నిలిచాడు. అయితే, ఈ రికార్డు 16 ఏళ్ల తర్వాత 2023లో బద్దలైంది. అప్పటివరకు యువీనే టాపర్..

**కవ్వించారు.. కుదేలయ్యారు**

ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో యువరాజ్ సింగ్ 16.4వ ఓవర్‌లో క్రీజ్‌లోకి వచ్చాడు. అప్పటికీ భారత్ స్కోరు 155/3. తొలి ఆరు బంతుల్లోనే మూడు బౌండరీలు కొట్టి దూకుడు ప్రదర్శించాడు. ఆ సమయంలోనే యువీతో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ ఆండ్రూ ఫ్లింటాఫ్ కయ్యానికి దిగాడు. మాటలతో రెచ్చగొట్టాడు. ఇక్కడే టీమ్‌ఇండియా ఇన్నింగ్స్‌లో టర్నింగ్ పాయింట్. స్టువర్ట్ బ్రాడ్ 19వ ఓవర్ వేసేందుకు వచ్చాడు. అప్పటివరకు తనవంతు కోసం వేచిచూస్తున్న యువీ సింహంలా జూలు విదిల్చాడు. యువీ ఆగ్రహానికి పాపం బ్రాడ్ బలిపశువు కావాల్సివచ్చింది. దర్బన్ మైదానం బెంబేలెత్తేలా యువీ ఆరు సిక్స్‌లు బాదేశాడు. స్టేడియం నలుమూలలా కొట్టడం అంటే యువీ సిక్సర్లను చూస్తే అర్థమవుతోంది. కేవలం 12 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసిన యువీని చివరికి ఫ్లింటాఫ్ ఔట్ చేయడం గమనార్హం. కాకపోతే అప్పటికే బాగా ఆలస్యమైపోయింది. మాజీ క్రికెటర్ రవిశాస్త్రి తన వ్యాఖ్యానంతో దీనిని అపురూపంగా మార్చేశాడు.

**ఒక్కో బంతి.. ఒక్కో వైపు**

మొదటి సిక్స్: డీప్ వికెట్‌కు, లాంగాన్‌కు మధ్య ఉండే కౌ కార్నర్ వైపు తొలి బంతిని యువీ సిక్స్‌గా మలిచాడు. అది దాదాపు 111 గజాల దూరం వెళ్లినట్లు సమాచారం.రెండో సిక్స్: అత్యంత నేర్పుగా ఫ్లిక్ చేసిన యువీ ఆ బంతిని డీప్ మీదుగా స్టాండ్స్‌లో పడేశాడు.మూడో సిక్స్: ఈసారి ఎక్స్‌ట్రా కవర్స్ మీదుగా అలవోకగా సిక్స్ బాదేశాడు. ఈ సిక్స్‌ను చూస్తే ఇంత ఈజీగా కూడా కొట్టేయచ్చా? అని అనుకోవడం సహజమే.నాలుగో సిక్స్: బ్రాడ్ రౌండ్ ది వికెట్ గార్డ్ తీసుకున్నాడు. కాస్త దూరంగా ఫుల్‌టాస్ వేశాడు. బ్యాక్‌వర్డ్ పాయింట్ మీదుగా సిక్స్‌గా మలిచాడు.ఐదో సిక్స్: మోకాలిని కాస్త ఒంచి ఓవర్ మిడ్‌వికెట్ మీదుగా యువీ కొట్టిన సిక్స్ మ్యాచ్‌కే హైలైట్. బంతి బాగా పైకి లేవడంతో అంతా క్యాచ్‌గా వస్తుందని ఊహించారు. అక్కడ కొట్టింది యువీ.. మళ్లీ ప్రేక్షకుల మధ్యలోనే పడింది.ఆరో సిక్స్: ఈసారి బంతిని వికెట్లకు సూటిగానే బ్రాడ్ విసిరాడు. కానీ, వైడ్ మిడాన్ మీదుగా సిక్స్ కొట్టిన యువీ సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టాడు. పొట్టి ఫార్మాట్‌లో వరుసగా ఆరు సిక్స్‌లు కొట్టిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com